# కరీంనగర్ వార్త

మంగళవారం 6, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## నేతన్నల నైపుణ్యానికి అబ్బురపడిన అమెరికా చేనేత నిపుణురాలు

చేనేత పరిస్థితులు నైపుణ్య రంగాలపై క్యారజాఫ్ అధ్యయనం



2లో...




2 లో..

## చాప క్రింద నీరులా
# సింగరేణి ప్రైవేట్ పరం

- సింగరేణితో కేంద్రం ఆట - కార్మిక వర్గంలో వెల్లువెత్తిన నిరసన జ్వాలలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థతో ఓ ఆట ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే దాదాపుగా నెల రోజుల క్రితం రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కేంద్రాన్ని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాట్లాడారు. ఈ సభలో ఆయన సింగరేణి కాలరీస్ సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం చేయమని, అలా ప్రైవేటీకరణ చేసే ఆలోచన కూడా కేంద్ర ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల కాలంగా కేంద్ర ప్రభుత్వం ఒక నూతన సాంప్రదాయాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండస్ట్రీ ముందుకు వచ్చింది. ఇందులో నూతనంగా ఒక ప్రతిపాదనలు తెచ్చారు. దేశ వ్యాప్తంగా నూతనంగా చేపట్టాలని సిద్ధం చేసిన నూతన బొగ్గు గగనులు ఓపెన్ టెండర్ విధానాన్ని ప్రవేశ పెట్టింది.

## ఖరారైన సెస్ డైరెక్టర్ స్థానాల
# రిజర్వేషన్‌లు



2 లో..

- బోయినపల్లి డైరెక్టర్ స్థానం ఎస్సీ
- సిరిసిల్ల టౌన్ 1, వేములవాడ టౌన్ 1 స్థానాలు మహిళలకు కేటాయింపు
- మిగతా 12 స్థానాలు జనరల్... మొత్తం ఓటర్లు 87,130
- 13,14,15 తేదిలలో నామినేషన్ల స్వీకరణ
- 16న నామినేషన్ల పరిశీలన.. 17న నామినేషన్ల ఉపసంహరణ
- వేములవాడలో ఈ నెల 24న ఎన్నికలు... 26న ఓట్ల లెక్కింపు
- ఎన్నికల వివరాలను ప్రకటించిన ఎన్నికల అధికారి మమత
- ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా సెస్ ఎన్నికలు

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘంకు జరిగే ఎన్నికలకు సంబందించిన డైరెక్టర్ స్థానాల రిజర్వేషన్‌లను ప్రకటించారు. మొత్తం 15 డైరెక్టర్‌ల స్థానాలకు గాను ఒకటి బోయినపల్లి డైరెక్టర్ స్థానం ఎస్సీ, సిరిసిల్ల టౌన్ 1, వేములవాడ టౌన్ 1 స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయగా మిగతా 12 డైరెక్టర్ స్థానాలను జనరల్‌కు కేటాయించారు. మొత్తం సెస్ పరిధిలో 87,130 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారి మమత ప్రకటించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను సోమవారం సాయంత్రం తెలిపారు. సెస్ ఎన్నికల రిజర్వేషన్‌ల కోసం ఎదురుచూస్తున్న నాయకులకు ఎట్టకేలకు ఉత్కంఠ వీడిపోయింది. ఎన్నికల ప్రక్రియ ప్రకటించడంతో సెస్ ఎన్నికల వాతవరణం మరింత వేడేక్కనుంది.



2లో...

## జోరుగా కల్తీ ఆయిల్
# అమ్మకాలు

- తనిఖీలు చేయాల్సిన అధికారులు...ఎక్కడ...?
- కల్తీ ఆయిల్‌తో వాహనదారుడి జేబుకి చిల్లు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** ఈరోజుల్లో ప్రతి ఇంట్లో ఒక్కరికి రెండు బైకులు ఉంటున్నాయి. అది కాకుండా కారు కూడా సర్వసాధారణం అయిపోయింది.

# రేపు సిఎం కేసిఆర్ రాక

- జగిత్యాలలో భారి బహిరంగ సభ
- పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న సిఎం
- 2325 మందితో పోలీస్ బందోబస్తు - జిల్లాలో ట్రాఫిక్ అంక్షలు
- సిఎం పర్యాటన ఇంచార్జిలుగా మంత్రులు తన్నీరు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్



2లో...

## ప్రజావాణి సమస్యలు
# త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

16 లో..



**కరీంనగర్, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ద్వారా 158 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు.

# చాప క్రింద నీరులా సింగరేణి ప్రైవేట్ పరం

**మొదటి పేజీ తరువాయి...**

ఈ ఓపెన్ టెండర్ విధానంలో జాతీయ అంతర్జాతీయ బొగ్గు ఉత్పాదక సంస్థలు ఎవరైనా ఈ టెండర్లలో పాల్గొనవచ్చు. అందులో టెండర్ దక్కించుకున్న సంస్థకు ఆ బొగ్గు గనులను అప్పగిస్తారు. అయితే ఇంత కాలం అలాంటి ప్రక్రియ లేదు. తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు నిక్షేపాలను అన్వేషణ చేసి ఏ ప్రాంతంలో బొగ్గు గనుల ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంటుందని అన్ని వివరాలు తెలియపరుస్తూ కేంద్ర ప్రభుత్వానికి అనుమతి కోరితే అన్ని అభ్యంతరాలు నివృత్తి చేసుకొని సింగరేణి సంస్థకే ఆ నూతన బొగ్గు గనుల తవ్వకానికి అనుమతులు కట్టబెట్టారు. కానీ ఇప్పుడు కొత్త ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం తెస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు బొగ్గు బ్లాక్‌ల కోసం అనుమతులు కోరింది. సింగరేణి అనుమతులను నిరాకరించారు. నూతనంగా పార్లమెంట్ ద్వారా తెచ్చిన రెగ్యులేటరీ అథారిటీ ప్రకారం దేశంలో ఉన్న ఖనిజ సంపద పొందడానికి కేంద్ర ప్రభుత్వానికి సర్వ అధికారాలు ఉంటాయని ఆ రెగ్యూలేషన్ సారాంశం. ఈ చట్టం ప్రకారం మన సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న ప్రాంతంలోని కోయగూడెం, కల్యాణి గని బ్లాక్ 6, సత్తు పల్లి బ్లాక్ 3, శ్రావణ్‌పల్లి తదితర బొగ్గు గనులు సింగరేణి కాలరీస్ పరిధిలో ఉన్నందున నూతన బ్లాక్‌లను కేటాయించాలని, ఎందుకంటే 134 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగి అందులో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా ప్రతి సంవత్సరం ఉత్పత్తి లోఖ్యాలను అధిగమించి వేల కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తున్న సింగరేణి సంస్థ అన్ని విధాల అర్హత కలిగి ఉందని సింగరేణి కాలరీస్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాధిస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బహిరంగ వేలానికి పెట్టిన 144 బొగ్గు బ్లాక్‌లలో ఇప్పటికే మన సింగరేణి సంస్థ పరిధిలో ఉన్న కోయగూడెం బ్లాక్ అరవింద్ కోల్ బ్లాక్ అనే నూతన బొగ్గు ఉత్పాదక సంస్థకు కేటాయించడాన్ని సింగరేణి సంస్థతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. ఇందుకోసం సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ఉద్యమాలు తారాస్థాయిలో కొనసాగుతున్నాయి. సింగరేణి సంస్థ ఆధీనంలోని ఈ నాలుగు బొగ్గు బ్లాక్‌లను బేషరతుగా సింగరేణి సంస్థకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆ నాలుగు బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి**

**- సింగరేణి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**



అన్ని హంగులు, అనుభవం ఉన్న సింగరేణి లాంటి ప్రభుత్వ రంగ సంస్థను కాదని నూతన బొగ్గు ఉత్పాదకత సంస్థలకు అత్యధిక బొగ్గు ఉన్న బ్లాక్‌లను కేటాయించడం పట్ల బొగ్గు రంగ పరిశ్రమ కార్మికులు మాత్రమే గాకుండా అన్ని రకాల కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ 2,30,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి సంస్థను కాదని ఇతర నూతన సంస్థలకు బొగ్గు బ్లాక్‌లను విరమించుకొని వెంటనే సింగరేణి సంస్థకు, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి, కల్యాణ్ ఖని బ్లాక్‌లను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈ బొగ్గు బ్లాక్‌లను బహిరంగ వేలం వేయడాన్ని కూడా రాజకీయ ఎత్తుగడ అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారని ఆయన అన్నారు.

# ఖరారైన సెస్ డైరెక్టర్ స్థానాల రిజర్వేషన్‌లు

**మొదటి పేజీ తరువాయి...**

త్వరలో జరుగనున్న సెస్ ఎన్నికలు ప్రధాన పార్టీలైన టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. రాష్ట్ర మంత్రి కెటిఆర్ సిరిసిల్ల నుంచే ప్రాతినిద్యం వహిస్తుండడంతో సెస్ ఎన్నికలపై దృష్టి సారించిన నేతలు పట్టు సాదించడానికి పావులు కదుపుతున్నారు. తిరిగి సెస్‌పై జెండా ఎగురవేసి పట్టు నిలుపుకోవాలని టిఆర్ఎస్ ఆరాటపడుతోంది. ఈ ఎన్నికల్లో గెలిచి తిరిగి ప్రతిష్టను కాపాడుకోవాలని బిజెపి, కాంగ్రెస్ వ్యూహాలు పన్నుతోంది. అలాగే ఈసారి సెస్ ఎన్నికలపై బిఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టింది. బిఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అందరి కంటే ముందుగానే కార్యకర్తల సమావేశం నిర్వహించి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రబాకర్ ఆద్వర్యంలో సెస్ ఎన్నికలకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఎలాగైన సెస్‌లో పట్టు సాదించాలనే లక్ష్యంతో ముందుకుకెలుతున్నారు. బిజెపి మాత్రం ఇంకా సెస్ ఎన్నికలపై పెద్దగా దృష్టి సారించినట్లు కనిపించడం లేదు. ఎన్నికల నోటిపికేషన్ విడుదల చేయడంతో ఎన్నికలపై ప్రత్యేక దృష్టిని సారించే అవకాశం ఉంది. నామినేషన్‌లకు ఇంకా సమయం ఉండడంతో అన్ని పార్టీల నుంచి పోటీ చేసేవారి జాబితాను రూపొందించే పనిలో అగ్ర నేతలున్నారు. ఈ నెల 13,14,15 తేదిలలో సెస్ ప్రధాన కార్యాలయంలో నామినేషన్‌లు స్వీకరించడం జరుగుతుంది. 16న నామినేషన్‌ల పరిశీలన, 17న నామినేషన్‌ల ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన, గుర్తుల కేటాయింపు ఉంటుంది. ఈ నెల 24న ఎన్నికలు, 26న ఉదయం 8 గంటల నుంచి వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. మొత్తం సెస్ పరిధిలో 15 డైరెక్టర్ స్థానాలకు 87,130 మంది ఓటర్లు ఉన్నారు. సెస్ ఎన్నికల నోటిపికేషన్ విడుదల చేయడంతో జిల్లాలో ఎన్నికల వాతవరణం వేడెక్కింది. డైరెక్టర్‌గా పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఆయా పార్టీల అగ్ర నేతలతో మంతనాలు జరుపుతున్నారు.

| డైరెక్టర్ స్థానం | ఓటర్లు | రిజర్వేషన్ |
|---|---|---|
| 1 సిరిసిల్ల టౌన్ 1 | 8,161 | మహిళ |
| 2 సిరిసిల్ల టౌన్ 2 | 7,179 | జనరల్ |
| 3 తంగళపల్లి | 6,702 | జనరల్ |
| 4 ఇల్లంతకుంట | 7,970 | జనరల్ |
| 5 గంభీరావుపేట | 6,106 | జనరల్ |
| 6 ముస్తాబాద్ | 6,607 | జనరల్ |
| 7 ఎల్లారెడ్డిపేట | 7,035 | జనరల్ |
| 8 వీర్నపల్లి | 1,518 | జనరల్ |
| 9 చందుర్తి | 6,353 | జనరల్ |
| 10 రుద్రంగి | 1,743 | జనరల్ |
| 11 కోనరావుపేట | 6,890 | జనరల్ |
| 12 వేములవాడ టౌన్ 1 | 7,729 | మహిళ |
| 13 వేములవాడ టౌన్ 2 | 2,470 | జనరల్ |
| 14 వేములవాడ రూరల్ | 3,765 | జనరల్ |
| 15 బోయినపల్లి | 6,902 | ఎస్సీ |

# నేతన్నల నైపుణ్యానికి అబ్బురపడిన అమెరికా చేనేత నిపుణురాలు





**మొదటి పేజీ తరువాయి...**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 05, ప్రభాతవార్త:** అమెరికాకు చెందిన చేనేత నైపుణ్య నిపుణురాలు కైరాజాఫ్ సిరిసిల్లలో సోమవారం పర్యటించారు. అమెరికా ప్రభుత్వ పరిశోదన గ్రాండ్‌తో ఆసియా ఖండంలోని వివిధ దేశాల్లో చేనేత పరిస్థితులు నైపుణ్య రంగాలపైన సమగ్రమైన అద్యయనం చేస్తున్న కైరా తన అద్యయనంలో బాగంగా సిరిసిల్లలో పర్యటించారు. ఇప్పటికే పలు దేశాల్లో ఉన్న పరిస్థితులపైన అక్కడి చేనేత పరిశ్రమపైన ఆమె ఇతర నేత కార్మిక క్షేత్రాలు సిరిసిల్ల, సిద్దిపేట జనగామ లాంటి ప్రాంతాలలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో ఉన్న పలువురు చేనేత కార్మికుల మగ్గాలను వారు నేస్తుననన బట్టలను వారి చేనేత నైపుణ్యాలకు సంబందిచిన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేనేత కళ నుంచి మరమగ్గాలవైపు సిరిసిల్ల నేతన్నలు మళ్ళిన చారిత్రాత్మక క్రమంపై ఆమె వివరాలను అడిగి తెలుసుకున్నారు. వినూత్నమైన చేనేత ఉత్పత్తులతో దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చిన హరిప్రసాద్‌ను కలిశారు. ఆయన రూపొందించిన వివిద చేనేత ఉత్పత్తులను ప్రధానంగా అగ్గిపెట్టెలో పట్టేలా నేసిన చీరను చూసి ఆయె అబ్బుర పడ్డారు. ఇంత అద్బుతమైన ప్రతిభ నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులను ఇంత వరకు తాను చూడలేదన్నారు. కైరా బృందం వెంట స్థానిక టెక్స్‌టైల్ ఎడి సాగర్‌తో పాటు నేత కార్మిక సంఘాల ప్రతినిధులున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరమగ్గాలు, జౌళి అభివృద్ధి కార్పోరేషన్ అద్యక్షులు గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వరస్వామి ఆలయం, బద్దిపోచమ్మ ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. దాదాపు 30 వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జోరుగా కల్తీ ఆయిల్ అమ్మకాలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రతి చిన్న పనికి బైక్‌తో బజార్లోకి వెళ్తాం. రిపేరు వచ్చిన ప్రతీసారి మెకానిక్‌ను సంప్రదించాల్సిందే. సిరిసిల్ల పట్టణంలో వేలకొలది వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనదారుడు ఆటో మొబైల్స్ ఇంజన్ ఆయిల్ మంచిది ఇవ్వమని అడిగితే వారికి నచ్చింది గిట్టుబాటు అయింది ఇస్తున్నారు. ఆయిల్ కంపెనీలో ఒరిజినల్‌లో వారికి తక్కువ పర్సంటేజ్ లాభం వస్తుంది. దీంతో కొందరు ఆటో మొబైల్స్ యజమానులు ఒరిజినల ఆయిల్ కంపెనీ పేర్లతో ఒక్క అక్షరం తేడాతో ఉన్న డూప్లికేట్ ఆయిల్‌ను వాహనదారులకు అంటగడుతున్నారు. వారికి అధిక లాభం వస్తుంది. కొందరు ఆటో మొబైల్ యజమానులు బైక్, కార్ల మెకానిక్‌ల దుకాణాల అద్దెలు చెల్లిస్తున్నారు. వాహనదారుడుకు ఇంజన్‌లో సమస్యలు ఎట్లా వస్తున్నాయో అర్థంకాక మళ్ళీ మెకానిక్ వద్దకు వెళ్తున్నారు. ఇలా అదనంగా డబ్బులు ఖర్చుతో పాటు వాహనం పాడైపోతుంది. డూప్లికేట్ ఆయిల్ ఇచ్చిన ఆటో మొబైల్ వారిపై అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారు. దర్జాగా ఒరిజినల్ ఆయిల్ లాగానే అమ్మేస్తున్నారు. వీటిపై తనిఖీలు చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఆటోమొబైల్‌లో ఏ వస్తువుకైనా బిల్లు ఇవ్వాల్సి ఉండగా ఒక్కరు కూడా బిల్లు లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నారు. సేల్స్ టాక్స్, కమర్షియల్ టాక్స్ బిల్లు లేకపోతే వీరికి నచ్చినంతనే వ్యాపారం నడిచిందని టాక్స్ ప్రభుత్వానికి కట్టుకుంటారు. సిరిసిల్ల పట్టణంలో పదుల సంఖ్యలో ఆటో మొబైల్, ఆయిల్ షాపులు వెలిశాయి. వీటిని తనిఖీలు చేయాల్సిన అధికారులు శాఖ ఉందో...లేదో...! వినియోగదారులకు, వాహనదారులకు అసలే తెలియదు. తనిఖీలు నిర్వహించి నకిలీ ఆయిల్, నకిలీ వాహనాలు విడిభాగాలను అమ్ముతున్న వారిని పట్టుకొని ప్రభుత్వ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

# రేపు సిఎం కేసిఆర్ రాక

**మొదటి పేజీ తరువాయి...**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలో బాగంగా సీఎం కేసిఆర్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన నూతన ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభోత్సవాలతో పాటు, భహిరంగ సభలు నిర్వహిస్తు తెలంగాణ వ్యాప్తంగా అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని ఏకతాటిపై నడిపిస్తున్న సీఎం కేసిఆర్ 2023లో వచ్చే సాదారణ ఎన్నికలకు ఇప్పటి నుండే పదను పేడుతున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే జగిత్యాల జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఈ నెల 7 రానున్నారు. జగిత్యాలలో కరీంనగర్ రోడ్డు లోని దరూర్ క్యాంపులో నూతనగా నిర్మించిన జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ( కలెక్టరేట్), వైద్యకళాశాల భవనానికి భూమిపూజతో పాటు, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయన్ని ప్రారంభిచనున్నారు. ఈ సభకు 70 ఎకరాల బూమి సమీకరించగా 40 ఎకరాల బూమిని చదును చేసి భహిరంగ సభకోసం అన్ని ఏర్పాటు చేస్తున్నారు. మొదట సీఎం కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, మెడికల్ కళాశాల భవనానికి భూమిపూజ చేసిన అనంతరం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం అక్కడే అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమావేశం కానున్నారు. అక్కడే బోజనం చేసి కొంత సమయం విరామం తీసుకోని మద్యాహ్నాం 2 నుండి 4.30 గంటల వరకు నిర్వహించే భహిరంగ సభకు భయలు దేరనున్నారు. సీఎం కేసిఆర్ పర్యాటనకు ఇంచార్జిలుగా మంత్రి హరీష్ రావు, మంత్రి కోప్పుల ఈశ్వర్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సిలు,కవిత, కౌశిక్ రెడ్డి, ఎల్ రమణ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,లు వ్యవహరిస్తున్నారు. పర్యాటనకు 2325 మంది పోలీసులతో బందో భస్తు ఏర్పాటు చేయగా రామగుండం సిపి, జగిత్యాల ఎస్‌పి సిఎం పర్యాటనకు ఇంచార్జిలుగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ అంక్షాలు మోతె బైపాస్, సాయి బాబా దేవాలయం బ్లాక్ చేయడం, సభ ప్రాంతానికి మోతె రోడ్డు వేంట విఐపిలు, పాత్రికేయులు మాత్రమేవెల్లడం, ఎ 1,2, ఎ 3,4 నెంబర్‌లలో గొల్లపెల్లి రోడ్ వెంట రెండు దారులు, నర్సింగాపూర్, మొతె రోడ్డు పై సభ స్థలికి రావడానికి మరో రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎవరి ప్రాంతం నుండి వారు సభ స్థలికి రావడానికి సులువుగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

## నేల పరిరక్షణ మనందరి బాధ్యత

### - మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్

ముత్తారం, (ప్రభాతవార్త)



నేల పరిరక్షణ మనందరి బాధ్యతని రైతులకు మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని భూసార ఆశ్యకత, నేల పరిరక్షణపై రైతులకు మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ అవగాహన కల్పించారు. సోమవారం ముత్తారం మండలంలోని ముత్తారం, ఖమ్మంపల్లి, మైదబండ రైతు వేదికల్లో ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. రసాయ ఎరువల వాడకం తగ్గించి, సహజ పద్ధతిలో రైతులు వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రవీందర్ రావు, సర్పంచ్‌లు సముద్రాల రమేష్, ఎర్రం శారద, మేడగోని సతీష్, ఏఇఒలు శ్రీలేఖ, మౌనిక, హారిక, జెఆర్ఎస్ఎస్ సభ్యుడు కట్కూరి రాజిరెడ్డి, రైతు కన్వీనర్లు బర్ల కొమురయ్య, సల్ల సమ్మయ్య, వెంకటేష్, రమేష్, రైతులున్నారు.

## విద్యుత్ షాక్‌తో విఆర్ఎ మృతి

ముత్తారం, (ప్రభాతవార్త)



విద్యుత్ షాక్‌కు గురై విఆర్ఎ మృతి చెందిన ఘటన రామగిరి మండలం బేగంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ముత్తారం మండలంలోని మచ్చుపేట పంచాయతీ పరిధి శుక్రవారంపేట గ్రామ విఆర్ఎగా విధులు నిర్వహిస్తున్న పూదరి నాగరాజు (33) అనే విఆర్ఎ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తన పొలం వద్దకు సోమవారం ఉదయం పనుల నిమిత్తం వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడని తెలిపారు. నాగరాజు ప్రస్తుతం ముత్తారం మండల తహశీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మృతుడు నాగరాజుకు భార్య రాజమణి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాగరాజు మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## మైనర్ బాలికను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు

జమ్మికుంట, (ప్రభాత వార్త)

జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అబాది జమ్మికుంటకు చెందిన కొమ్ము అశోక్(35) అనే వ్యక్తి మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తున్నాడని మైనర్ బాలిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొమ్ము అశోక్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామచందర్ రావు తెలిపారు.

## దివ్యాంగులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రదానం

ముత్తారం, (ప్రభాతవార్త)




దివ్యాంగులకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రదానం అని వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు అన్నారు. ముత్తారం మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావుతోపాటు తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ కలికోట శ్రీనివాస్, ఎంఈఓ సంపత్ రావు, ముత్తారం కాంప్లెక్స్ హెచ్ఎం హైమావతి హాజరయ్యారు. దివ్యాంగులని తక్కువ అంచనా వేయకుండా వారిలో దాగున్న ప్రతిభను గుర్తించి, ఆ దిశగా వారికి తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని సూచించారు. వైకల్యం ఉందని అసంతృప్తి చెందకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం దివ్యాంగులకు ఆటల పోటీలు, డ్యాన్సు, చిత్రలేఖనం, పాటల, క్విజ్ పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు.

## అనారోగ్య బాధితునికి పరామర్శ

ముత్తారం, (ప్రభాతవార్త)



ముత్తారం మండలం కేశనపల్లికి చెందిన ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇనుముల బాపు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట ఎంపిటిసి రామగళ్ల పోచమ్మ మధు, ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, వార్డు సభ్యులు రామగళ్ల రాధ రమేష్, రామగళ్ల రాజ్‌కుమార్, ఇనుముల మల్లేష్, పెరుక క్రిష్ణ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు



## సిఐటియు జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

మంథని రూరల్ - (ప్రభాతవార్త)



ఈనెల 10,11వ తేదీల్లో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీలో రెండురోజుల పాటు నిర్వహించే సిఐటియు జిల్లా మహాసభలను ప్రతి ఒక్కరు విజయవంతం చేసేవిధంగా చూడాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన సిఐటియు జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు జిల్లా మహాసభలకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతారని మొదటిరోజు వేలాది మందితో ర్యాలీ ప్రదర్శన ఉంటుదని ఆదేవిధంగా రెండవరోజు ప్రతినిధుల సభ ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందించటం జరుగుతుందన్నారు. ఈ సభలకు మంథని ప్రాంతం నుండి ఉద్యోగ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్లకొండ రాజయ్య, సింగారపు గట్టయ్య, మల్లేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

## కాలువలను కబ్జాచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

రామగిరి - (ప్రభాతవార్త)



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయితీ పరిధిలోని బేగంపట ఎక్స్ రోడ్డులోని ఎల్-4 కెనాల్, కల్వచర్ల ప్రాంతంలోని ఎల్-3 కెనాల్ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జాచేస్తున్నారని వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రత్నాపూర్ గ్రామానికి చెందిన కందే పోచం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుచేశారు. విలువైన ఈ స్థలాలకు కొంతమంది కబ్జాచేస్తున్నారని మరికొందరు ఏకంగా ఇండ్ల నిర్మాణం చేపట్టు తున్నారని వీటి గురించి ఎస్ఆర్ఎస్పి అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన ఫిర్యాదుచేశారు. ఇప్పటికైన విలువైన స్థలాన్ని కబ్జాకుగురికాకుండా కాపాడాలనిఆయన కోరారు.

# మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

సుల్తానాబాద్, (ప్రభాతవార్త) :

హెచ్‌డిఎఫ్‌సి కంపెనీ పేరిట నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు చేయిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలంలోని కనుకుల గ్రామ శివారులో గతంలో ఒక రోడ్డు ప్రమాదం జరుగగా ఈ ప్రమాదానికి సంబంధించి టాటా ఏసీ ఈమ్యాజిక్ వాహనానికి ఇన్సూరెన్స్ పరిహారం క్లెయిమ్ చేసుకునేందుకు వెహికల్ ఓనర్ వేము ఆశిష్, వరికోలు గ్రామం కోహెడ మండలం అనునతను సంబంధిత పత్రాలను నమోదు చేశారు. ఈ వెహికల్ ఇన్సూరెన్స్ ఫేక్‌దిగా హెచ్‌డిఎఫ్‌సి ఇన్సూరెన్స్ విభాగం అధికారులు తేల్చారు. ఇదే విషయాన్ని హెచ్‌డిఎఫ్‌సి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ రంగారెడ్డి జిల్లాకు చెందిన డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ నంద్యాల అరవింద్ సుల్తానాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణకు రంగంలోకి దిగి నకిలీ ఇన్సూరెన్స్ రాకెట్ డొంక లాగారు. ఓదెల మండలం శానగొండ గ్రామానికి చెందిన గాజుల లక్ష్మణ్ అనే ఆటో డ్రైవర్ వరంగల్ మెకానిక్ షాపు వద్ద పరిచయమైన మహ్మద్ షఫీ అనే వ్యక్తితో కలిసి ఈఫేక్ ఇన్సూరెన్స్ సృష్టించి పలువురిని మోసాలకు గురి చేసినట్లు విచారణలో తేలింది. ఆటో రిపేరు చేసుకునేందుకు




వరంగల్ వెళ్లిన లక్ష్మణ్‌కు మహ్మద్ షఫీతో పరిచయం ఏర్పడింది. తనకు పరిచయం ఉన్న డ్రైవర్ల వద్ద రూ.3వేల నుండి రూ.5వేల వరకు సేకరించి, వెహికల్స్ ఆర్‌సి బుక్‌లను ఇతర పత్రాలను లక్ష్మణ్, మహ్మద్ షఫీ కి వాట్సాప్ చేస్తుండేవాడు. వీటి ఆధారంగా మహ్మద్ షఫీ నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను సృష్టించి అందజేసేవాడు. ఇలాంటి నకిలీ ఇన్సూరెన్స్ ఇప్పటివరకు 50-60కేసులను గుర్తించడం జరిగిందన్నారు. నిందుతులు లక్ష్మణ్, మహ్మద్ షఫీలను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎస్సై ఉపేందర్‌రావు, ఏఎస్సై తిరుపతి, పీసీలు తిరుపతినాయక్‌లు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక అనారోగ్యం భారీన పడి వ్యక్తి మృతి

ముత్తారం, (ప్రభాతవార్త)



ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ ముత్తారం మండల కేంద్రానికి చెందిన మంకు శంకర్ (55) అనే వ్యక్తి మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న తన తండ్రిని వరంగల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించామని, చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందారని మృతుని కుమారుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు.

# వరదలతో దెబ్బతిన్న రోడ్లకు సత్వరమే నిధులు మంజూరు చేయాలి

**- రాష్ట్ర ఆర్అండ్‌బి మంత్రికి శ్రీధర్‌బాబు ప్రతిపాదనలు**

మంథని - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లో జూన్, జూలైలో వచ్చిన వరదల మూలంగా పలు మండలాల్లో అనేక రోడ్లు తీవ్రంగా దెబ్బతినాన్నయని వరదల మూలంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్అండ్‌బి శాఖ మంత్రికి ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సోమవారం అందించారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో చాలా రోడ్లు బారీ వర్షాలతో, వరదలతో దెబ్బతిని గుంతలుగా మారాయని వీటి మూలంగా ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారని ఎఫ్‌డిఆర్ (వరదలతో దెబ్బతిన్న రోడ్లు)ను పీరియాడికల్ రోడ్ల రెనివల్‌కు నిధులు కేటాయించాలని ఆయన కోరారు. దీనిలో భాగంగా మంథని మండలంలో ఎఫ్‌డిఆర్ రెనివల్ రోడ్డుకోసం ఎక్లాస్‌పూర్ నుండి ఖమ్మంపల్లి రోడ్డుకు రూ.6కోట్లు, పిడబ్ల్యూ రోడ్డు నుండి వెంకటాపూర్ వరకు రోడ్డుకు రూ. 32లక్షలు, మంథని నుండి ఓడేడ్ వరకు ఎఫ్‌డిఆర్ రెనివల్ రోడ్డు కోసం రూ.8.50కోట్లు, ముత్తారం మండలం ఎఫ్‌డిఆర్ రెనివల్ రోడ్డుకు ఖమ్మంపల్లి నుండి ఓడేడ్ వరకు రూ.7కోట్లు, అదేవిధంగా ముత్తారం మండలం లోని కేశన్‌పల్లి వద్ద కల్వర్టు నిర్మాణం కోసం రూ. 1కోటి నిదులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కాగా వీటిపైన వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వార నిధులు మంజూరు చేసే విధంగా చూడాలని ఆయన ఆర్అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని కోరారు.



## ఇచ్చిన హామీని సిఎం కెసిఆర్ నెరవేర్చాలి

**-చెరుకు ఉత్పత్తిదారుల సంఘం**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఈనెల 7న సిఎం కెసిఆర్ జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న తరుణంలో గతంలో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని చెరుకు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఫ్యాక్టరీ పునరుద్దరణపై ఎటువంటి ప్రకటన ఇవ్వకపోవడం విచారకరమని ఫ్యాక్టరీ మూతపడి 7సం.లు గడవడంతో చెరుకు రైతులకు సమస్యలు తీవ్రతరమయ్యాయని తెలిపారు. ఇతర ప్రాంతాలకు చెరుకును తరలించడం ఇబ్బందిగా మారిందని ఇట్టి సమస్యను దృష్టిలో ఉంచుకుని సిఎం కెసిఆర్ తన పర్యటలో ఫ్యాక్టరీ పున:ప్రారంభంపై సరైన నిర్ణయం తీసుకుని ప్రకటన విడుదల చేస్తారాని కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

**- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపు**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



జగిత్యాలలో ఈనెల 7న జరిగే సిఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో ఏర్పాట్లపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ నూతన భవన సముదాయాన్ని ప్రారంభించి, అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఉదయం 10 గంటలకు ఆయా మండలాల నుండి బయలుదేరుతారని, నియోజకవర్గంలోని 5వేల మంది టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజా ప్రతినిధులు తరలివెళ్ళడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి సిఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## నేల ప్రాముఖ్యత, భూసార నిర్వహణలపై అవగాహన

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండంలోని మొగిలిపేట, చిట్టాపూర్ గ్రామాలలో రైతు వేదిక యందు ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా నేల ప్రాముఖ్యత భూసార నిర్వహణపై రైతులు చేపట్టవలసిన యాజమాన్య పద్దతులపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి లావణ్య మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సహాజ వనరుల్లో నేల అతిముఖ్యమైనదని, సమస్త జీవరాశులు, మానవాలి మనుగడ ఈలేపైనే ఆధారపడి ఉందన్నారు. భూమి సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయని తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారి అన్నదాతలు ఆర్థిక పురోగతి సాధిస్తారాని తెలిపారు. రైతు బాగుంటేనే అన్ని వర్గాలు, అన్ని రంగాలు ప్రగతి పథంలో పయనిస్తాయని తెలిపారు. అవగాహన లోపంతో నేల, నీటి సంరక్షణ చర్యటు పాటించడం అంతంతా మాత్రంగానే ఉందని నేల స్వభావాన్ని పరిరక్షించుకునే దిశగా 2013 నుండి ఏటా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా నేలల దినోత్సవాన్ని నిర్వహించడం మొదలు పెట్టారాని తెలిపారు. ఈ క్రమంలో నేల , నీటి సంరక్షణ చర్యలపై రైతుల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన పత్తి ధరలు

**- గరిష్ట పత్తి ధర రూ. 8250**

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఈ సీజన్‌లో పత్తి ధరలు పెరిగినట్టే పెరిగి మళ్ళీ తగ్గుముఖం పట్టాయి. సీజన్ ప్రారభం నుండి పత్తి ధరలు ఆశాజనకంగా ఉండి రైతులకు ఆనందం కలిగించాయి. ఆనందం ఎన్నో రోజులు నిలువలేదు. పత్తి ధరలు ఇంకా పెరుగుతాయని రైతులు ఆశించగా కొద్దిపాటి తేడాతో పత్తి ధరలు కొన్ని రోజులు నిలకడగా కొనసాగుతూ కొన్ని రోజులు పెరుగుతూ మరికొన్ని రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. పత్తి ధరలు రైతులను అయోమయానికి గురి చేస్తున్నాయి. ధరలు పెరుగుతాయా... తగ్గుతాయా... అనే సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయి. సోమవారం జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 8250 పలికింది. మార్కెట్ యార్డుకు 110 వాహనాలలో రైతులు 1073 క్వింటాళ్ళ విడి పత్తిని 30 మంది రైతులు 67 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. పత్తి వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా గరిష్ట ధర రూ. 8250, కనిష్ట ధర రూ. 6000 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

# కోరుట్ల వార్త

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం ప్రజలందరు సుఖసంతోషాలతో ఆనందంతో ఉండాలని అదేవిధంగా రైతులకు పుష్కలంగా పంటలు పండాలని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పసా్వమి దేవాలయంలో, దత్తాత్రేయస్వామి దేవాలయంలో ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి కృపతో అదేవిధంగా దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో అర్చకులు జడ్పీ చైర్మన్ పుట్ట మధు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎంఎస్ రెడ్డి, కౌన్సిలర్లు కాయితి సమ్మయ్య, కుర్రు లింగయ్య, మల్క రామారావుతో పాటు పలువరు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## మంథని ఆర్డీవోను సన్మానించిన స్వర్ణకారులు

మంథని - ప్రభాతవార్త



మంథని నూతన ఆర్డీవోగా భాద్యతలు స్వీకరించిన వీరబ్రహ్మాచారిని మంథని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం సభ్యులు పూలమాల శాలువతో ఆయనకు సత్కరించారు. అనంతరం వారు పట్టణంలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి దేవాలయానికి రావాలని వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుండోజు ప్రవీణ్‌కుమార్, సీనియర్‌సభ్యులు పూసాల బాలాజీ, మోదుంపురం విజయ్‌కుమార్,, మామూనూరి రాజు, సిరికొండ శ్రీనివాస్,, భోగోజు రమేశ్, గనే న్నరువరపు లచ్చున్న, దేవరకొండ నాగేశ్, కొండపర్తి కృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

## వడ్డెర భవన్‌కు భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో వడ్డెరలకు కేటాయించిన స్థలంలో సోమవారం వడ్డెర భవన్‌కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ముసిపట్ల తిరుపతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గాజుల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వడ్డెర కులస్థులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయండి

## ఎమ్మెల్యే సంజయ్‌కు ప్రాతినిధ్యం చేసిన టిఆర్‌టిఎఫ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలో వైద్య కళాశాలకు అనుబంధంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు అందుబాటులో ఉండే విధంగా వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌చే మంజూరు చేయించగలరని టిఆర్టీఎఫ్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు తుంగూరి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్రం శ్రీనివాస్‌గౌడ్‌లు స్థానిక జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను సోమవారం రోజు కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే చేసిన కృషికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందులో భాగంగా జిల్లాలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్,జర్నలిస్టులకు అందరికీ ఉపయోగపడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయించడానికి కృషి చేయాలని కోరడం జరిగింది.దీనివల్ల జిల్లాలోని దాదాపు 12 వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మాసవారి వైద్య పరీక్షలు, మందులు ఈ వెల్నెస్ సెంటర్లో అందుబాటులో ఉండగలవని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్,జగిత్యాల అర్బన్ మండల శాఖ అధ్యక్షులు ఎం.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లికాపురోత్తమ్మ ప్రతిష్ట

### అయ్యప్ప ఆలయంలో ఘనంగా పడిపూజ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల అయ్యప్ప స్వామి ఆలయంలో మల్లికాపురోత్తమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.జగిత్యాలకు చెందిన వాస్తు,జ్యోతి శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాల చార్య కౌశిక పర్యవేక్షణలో సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో,మంగళ వాయిద్యాలు,వేద మంత్రోచ్చారణల మధ్య మల్లికాపురోత్తమ్మ అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా కార్యక్రమాలు చేసిన పిదప విగ్రహ ప్రతిస్థాపన చేశారు.18 మెట్లకు 18 యంత్ర ప్రతిష్ట చేశారు.ఆలయంలో అయ్యప్ప పడిపూజను స్వాముల భజనలతో భక్తుల కోలాహలం మధ్య అర్చన స్వామి ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామికి సంబంధించిన పాటలు భక్తులను అలరించాయి.అనంతరం పాల్గొన్న అయ్యప్ప స్వాములు,భక్తులు,మాతలకు అన్నదానం(బిక్ష) చేశారు.అయ్యప్ప సేవా సంఘం ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## టిఆర్ఎస్ విద్యార్థి కార్యకర్తల సమావేశం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల టిఆర్ఎస్ విద్యార్థి నాయకులు బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో మోతె తెరాస ఆఫీస్‌లో తెరాస విద్యార్థి కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ హాజరైయ్యారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నాయకుడు సిఎం కెసిఆర్‌ను, విద్యారంగంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడం కెసిఆర్‌కే సాధ్యమైనదని, జగిత్యాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు,శంకుస్థాపనకు వస్తున్న కెసిఆర్‌కు ఘన స్వాగతం పలకాలని,బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కతరోజుగిరి,విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరిఫ్,సంతోష్,మొయిజ్,పులి నర్సయ్య,మహేష్,మధు,నవీన్,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేద్దాం

### బిజెపి శ్రేణులతో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరావు

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రను జగిత్యాలలో విజయవంతం చేద్దామని ఆ దిశగా ప్రతి కార్యకర్త కృషి ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.సోమవారం బిజెపి రూరల్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు నలువాల తిరుపతి అధ్యక్షతన స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు హాజరైయ్యారు.ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి,బిజెపి పార్టీని గడప గడపకు పరిచయం చేయడమే లక్ష్యంగా బండి సంజయ్ పాదయాత్ర ఉంటుందన్నారు.ఈ పాదయాత్రను జగిత్యాల పరిధిలో విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త సిద్ధంగా ఉండాలని కోరారు.సత్వరమే పార్టీ బూత్ నుంచి వంద మంది ప్రజలను ప్రజాసంగ్రామ యాత్రలో భాగస్వాములను చేయాలని సత్యనారాయణ రావు పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్,పన్నాల తిరుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శి పెద్ద గంగారాం,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పొట్టవత్తిని భరత్,గొస్కుల గంగాధర్,ఎంపిటిసి పూదరి శ్రీనివాస్,మండల ఉపాధ్యాక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థుల ప్రగతికి ప్రభుత్వం కృషి

*బుగ్గారం,ప్రభాతవార్త :*



ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైస్ ఎంపిపి సుచేంధర్ పేర్కొన్నారు.సోమవారం బుగ్గారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో భూమయ్య అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు.ఎంఈవో మాట్లాడుతూ సాధారణ పిల్లలతో సమానంగా ప్రత్యేక అవసరాల విద్యార్థులు విద్యాభ్యాసం కొనసాగించడానికి వీలుగా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల పిల్లల సంక్షేమం కోసం ఉపకార వేతనాలు సహా,అందిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు.వైకల్యం అనే మానసిక భావన వారిలో ఏర్పడకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్‌గౌడ్‌కో ఆప్షన్ సభ్యుడు రెహమాన్,ప్రధానోపాధ్యాయుడు బాల గంగాధర్,ఐఈ ఆర్‌పిలు శ్రీనివాస్,శ్రీలత,సిఆర్పి పురుషోత్తం,ఉపాధ్యాయులు తిరుపతి,వేణు,వివిధ గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మండ్లుకు ఘన సన్మానం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియామకమైన దట్నూర్ గ్రామానికి చెందిన కాంపెల్లి హన్మండ్లును, డైరెక్టర్ జేరిపోతుల నరేష్‌ను గొల్లపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు సోమవారం మార్కెట్ యార్డు ఆఫీసులో ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా హనుమండ్లు మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని నాయకులు కోరుకున్నారు.ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్,గొల్లపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెవులమద్ది విక్రమ్,ఉపాధ్యాక్షులు సంతోష్,జంగిలి శ్రీను,ప్రధాన కార్యదర్శి చెవులమద్ది సురేందర్,కోశాధికారి మల్లేష్,బొల్లారం ధనంజయ్, రాజయ్య, చిన్న గంగయ్య, చంద్రయ్య, సతీష్, నవీన్, నిశాంత్,చందు, కార్తీక్, సతీష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ నామకరణం చేయాలి

### వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనందం

*జగిత్యాల,ప్రభాతవార్త :*

భారతదేశ నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ నామకరణం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని రామాలయ కళ్యాణ మండపంలో జగిత్యాల జిల్లా అంబేద్కర్ సంఘం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశల కనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని,అంబేద్కర్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అంబేద్కర్ వల్లనే రాజ్యాంగం నిర్మితమై ఫలాలను పొందుతున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా




అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మిరాజ్యం,ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి మల్లేష్,అధ్యక్షులు తిరుమలయ్య,ఉపాధ్యాక్షులు లక్ష్మి నర్సయ్య,మారంపల్లి నారాయణ,జాయింట్ సెక్రెటరీ గుడిసె రవి,మహిళలు కన్వీనర్లు రమ్య,లక్ష్మి,మాజీ అధ్యక్షులు శంకర్ వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# బిసిలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### -కలెక్టర్ కార్యాలయం ముందు బిఎస్పి ధర్నా

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



బిసిలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బిఎస్పి నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఎఒకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ బిస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమారు పిలుపు మేరకు జనాభా ప్రతిపాదికన ప్రకారరం బిసిలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని, బిసి కుల జనగణమన వెంటనే ప్రకటించాలని చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని తెలిపారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 74శాతం రిజర్వేషన్లు, జార్ఖండ్ రాష్ట్రంలో 64శాతం రిజర్వేషన్లు, తమిళనాడులో 62శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలు చేస్తున్నారాని అలాగే తెలంగాణలో కూడా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధాని మోడిలు బిసిలని చెప్పుకుంటూ బిసిలకు మాత్రం చట్టసభలలో విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని చిత్తశుద్ధి ఉంటే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్‌సింగ్, కోల రాములు, గడప చంద్రశేఖర్, గోరుమంతుల ప్రభాకర్,పాల్గొన్నారు.

## కోరా హైస్కూల్లో కౌన్సిల్ ఎన్నికలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**




విద్యార్థుల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికి కోరా హైస్కూల్లో మోడల్ ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ వంగాల సంతోష్ రెడ్డి తెలిపారు.సోమవారం నగరంలోని కోరా హైస్కూల్లో స్కూల్ కెప్టెన్,స్పోర్ట్స్ కెప్టెన్,కల్చరల్ కెప్టెన్,స్వచ్ఛభారత్ కెప్టెన్,డిసిప్లేన్ కెప్టెన్‌ల కోసం ఎన్నికలను నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఓట్లు వేసి కెప్టెన్లను ఎన్నుకున్నారు.ఎన్నికలు విద్యార్థుల్లో సామాజిక అవగాహన,పోటి తత్వాన్ని పొంపొందిస్తాయని సంతోష్ రెడ్డి అన్నారు.ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించి,బ్యాడ్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మైపాల్ రెడ్డి,డైరెక్టర్లు వరప్రసాద్,రామ్‌రెడ్డి,సింహచలం హరికృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 6 నుంచి 22 వరకు సర్వే

**ముత్తారం, ప్రభాతవార్త.**



లెప్రసీ కేస్ డిటెక్షన్‌లో భాగంగా ఈ నెల 6 నుంచి 22 వరకు ముత్తారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు సర్వే నిర్వహిస్తారని ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ షణ్ముఖ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లతో కలిసి ఈ సర్వేపై మాట్లాడారు. ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 9 వరకు ఇంటింటికి తిరుగుతూ తెల్ల మచ్చలు ఉన్న వాళ్లను ఈ సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వేకు సహకరించాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డా.నరేంధర్‌కి ఘన సన్మానం

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కే ంద్రంలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.నరేంధర్‌కి పిజి వైద్య విద్యలో ఎండి అనస్పిస్య సీటు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డిలు సోమవారం పూలమాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర భ్ంగా వారు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో డా.నరేంధర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించారాని కొనియడారు.

## అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సంజీవ్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బూరం సంజీవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బట్టు రుద్ర శేఖర్‌లను జాతీయ ఉపాధ్యక్షుడు మగ్గిడి వెంకటనర్స య్య, జాతీయ సహాయ కార్యదర్శిగా బాల్క మోహన్ సూచనల మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నేరెళ్ళ శ్రీధర్‌లు నియమించినట్లు తెలుపుతూ డివిజన్ అధ్యక్షుడు మ్యాకల తుకారాం, ఉపాధ్యక్షుడు మ్యాకల సాగర్, మెట్‌పల్లి మండల అధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌లు నియమక ఉత్తర్వులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షుడు బూరం సంజీవ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని, ఎస్సి,ఎస్టి, బిజి, మైనార్టీ వర్గాల కోసం నిరంతరం పోరాడుతానని, నా నియమకానికి సహకరించిన నాయకులు అందరికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ళ సృజన్, నిఘా రాజేష్, ఉగ్గెరి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ హామీ ఏమాయే ఇచ్చిన హామీలను మరిచిన కెసిఆర్

### -కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ జగిత్యాల పర్యటనలో చెరుకు రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుని చెరుకు ఫ్యాక్టరీని తెరిపించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమావరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి కాగానే రైతులను నిలువున ముంచిన కెసిఆర్ జగిత్యాల సభలో స్పష్టమైన హామీ ప్రకటించాలని రైతులకు ఋణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి రైతులు బ్యాంక్ చుట్టూ ప్రదీక్షణలు చేస్తున్న రైతులు ప్రభుత్వానికి కనిపించడం లేదని ఇలాగే కొనసాగితే రాబోయే రో జుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారాని హెచ్చరించారు. తక్షణమే షుగర్ ఫ్యాక్టరీ తెరిచి, ఋణమాఫీ చేసి రైతుల పక్షనా నిలవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు అబ్దుల్ ఆజీజ్, అందె మారుతి, దుర్గం శేఖర్, రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభను విజయవంతం చేయండి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ సభను విజయవంతం చేయాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పిలుపునిచినట్లు మల్లాపూర్ జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి,వెంపేట నర్సా రెడ్డి, సిరిపురం రవీంధర్‌లు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగాస్వామిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారుమాట్లాడుతూ ఈనెల 7న జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న కెసిఆర్ అనంతరం కార్యకర్తల మధ్య భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇట్టి బహిరంగ సభకు మల్లాపూర్ గ్రామం నుండి వార్డుకు ఒక బస్సు చొప్పున 14 బస్సులు బయల్దేరనున్నాయని ఒక్కో బస్సుకు నల్గురు ఇంచార్ జలు ఉండనున్నట్లు తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, క్యాతం సురేష్, సెంట్రింగ్ లక్ష్మణ్, మొరపు గంగరాజం, చిట్టేడి రమేష్‌రెడ్డి, బొక్కల నాగరాజు, తెడ్డు గంగాధర్, మహబూబ్, నల్ల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం కమిటి అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



ఇటీవల జరిగిన మర్కాజి ఇంతేజామి ముస్లిం కమ్యూనిటి ఎన్నికలలో మెట్‌పలి ్ల అధ్యక్షుడిగా గెలుపొందిన మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషాను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ ఫంక్షన్ హాల్‌లో గజమాలతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కల్వకుంట్ల సుజిత్‌రావు, మహ్మద్ షాకీర్ సిద్ధిఖీ, ఆక్టర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

పట్టణంలోని గాజులపేటకు చెందిన షకీరాబేగంను అనుమానంతో భర్త షకీల్ బేగ్ హత్య చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాళ్లోకి వెళితే...హ్రాజబేగం పెద్ద కూతురు షకీరాబేగంకు షకీల్‌బేగ్‌తో వివాహం కాగా తరుచు లేనిపోని అనుమానాలు పెంచుకుని ఇష్టారీతినా తిడుదూకొట్టేవాడని



గతంలో ఎన్నోమార్లు కుల పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించినట్లు షకీరాబేగం తల్లి తెలిపారు. కాగా సోమవారం మధ్యాహ్న సమయంలో ఉద్దేశ్యపూర్వకంగానే షకీరాబేగం నిద్రపోతునన సమయంలో భర్త షకీల్‌బేగ్ గొంతు నులిమి, తలపై ఒక బండరాయితో కొట్టి చంపి పారిపోయడాని మృతురాలి తల్లి హ్రాజబేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని మెట్‌పల్లి ఎస్సై పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

**సెయింట్ ఆంథోని పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**



తిమ్మాపూర్, ప్రభాత వార్త: శ్రీకర్ విద్యార్థి మృతిపై న్యాయ విచారణ జరిపి బాధ్యులైన స్కూల్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, వెంటనే గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ... సెయింట్ ఆంథోని పాఠశాల విద్యార్థి శ్రీకర్ మరణంపై స్కూల్ యాజమాన్యం బాధ్యత వహించాలని, వెంటనే స్కూల్ గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విద్యార్థి మరణం ప్రైవేటు స్కూల్ యాజమాన్య హత్యగా భావిస్తున్నామని అన్నారు. జిల్లాలో నిబంధనలకు అనుగుణంగా అనేక ప్రైవేటు పాఠశాలల్లో కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు, మూత్రశాలలు, ఆటస్థలాలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల పట్ల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహ రించడంతో పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకుండా ప్రైవేటు పాఠశాలలు అర్హత లేని అధ్యాపకులతో బోధన చేయిస్తున్నారని అన్నారు. జిల్లాలో అనేక ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఇరుకు గదుల్లో, అపార్ట్‌మెంట్‌లలో తరగతులు నడుస్తున్నప్పటికి విద్యాశాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా నాయకులు మామిడిపల్లి హేమంత్, కేషబోయిని రాము, కనకం సాగర్, సందీప్ రెడ్డి, వినయ్, రాహుల్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## సేంద్రియ ఎరువులతో పంట దిగుబడి

పెగడపల్లి - ప్రభాతవార్త :



రైతులు తమ వ్యవసాయ భూములలో పండిస్తున్న పంటలకు సేంద్రీయ ఎరువుల వాడి పంట దిగుబడి పెంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచించారు. మండలంలోని పెగడపల్లి, నందగిరి, ఎల్లాపూర్ క్లస్టర్‌లోని రైతు వేదికలలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా సోమవారం రైతులకు పంటలపై అవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఈవోలు మాట్లాడుతూ నేలను సంరక్షించుట కొరకు వరి కొయ్యలను కాల్చకుండా సూపర్ పాస్పేట్ చల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు మేరుగు శ్రీనివాస్, గాజుల రాకేష్, గోలి మహేంధర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు, ఆర్బిఎస్ కన్వీనర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**పీఎం కిసాన్ ఈ కేవైసీ చేయించుకోవాలి............**

మండలంలోని రైతులు ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన ఈ కేవైసీ చేయించుకోని రైతులు ఈ కేవైసీ మీసేవ సెంటలో చేయించుకోవాలని నందగిరి క్లస్టర్ ఎఈవో ఆశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. లేనిచో పీఎం కిసాన్ పథకం కింద వచ్చే ఆర్థిక సహాయం ఆగిపొతుందని తెలిపారు. ప్రధానమంత్రి సమ్మాన్ నిధి యోజన లబ్ధిదారులు ఈ కేవైసీ చెయించుకొని వారు తప్పకుండా చేయించుకోవాలన్నారు.

## రాగి జావ ఆరోగ్యంకు చాలా మంచిది

**సర్పంచ్ గంగుల పద్మ**

కొడిమ్యాల ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచన గంగుల పద్మ, మల్లేశ్‌యాదవ్ సోమవారం విద్యార్థులకు రాగి జావ అందించి విద్యార్థులకు త్రాగించారు. అనంతరం మాట్లాడుతూ రాగి పౌడర్, బెల్లం కలిపి ఉడికించి విద్యార్థులకు త్రాగించడం వలన ఆరోగ్యంగా ఉంటారని ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రభుత్వం ఈ అవకాశంను కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బసనవేని మహేష్, ఉప సర్పంచ్ పెంకాసుల లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, ఎస్ఎంసి ఛైర్మన్ ఇట్నవేణి మహేందర్, నాయకులు పెంకాసుల మల్లయ్య, ఉపాధ్యాయులు లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానాల రైతు వేదికలో ప్రపంచ మృతిక దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మానాల రైతు వేదికలో సోమవారం ప్రపంచ మృతిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏఈఓ మంజుల మాట్లాడుతూ... భూమి సారవంతంగా ఉన్నప్పుడే పంటలు అధిక దిగుబడులు వస్తాయని, ఈ సందర్భంగా భూసార సంరక్షణకై రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రభుత్వం చేపట్టిన ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని దీనివలన అధిక లాభాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, సర్పంచ్ నల్లాల లక్ష్మి బుచ్చన్న, ఉప సర్పంచ్ రాజన్న, ఎంపిటిసి ముదిగంటి అనిత రాజు రెడ్డి, రైతుబంధు సభ్యులు చీకట్ల మల్లయ్య, కోయిల రాజయ్య, ఎడిపల్లి రాజా, శ్రీనివాస్, చంద్రమోహన్, భాస్కరరావు, శ్రీనివాస రావు, చంద్రయ్య, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు బాధితులను ఆదుకోవాలి

కొడిమ్యాల ప్రభాత వార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కొండగట్టు బస్సు ప్రమాదంలో బాధితులు నిరసన వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో మరణించిన మరియు గాయపడ్డ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రమాదం జరిగి నాలుగు సంవత్సరాలు అయినా సీఎం కేసీఆర్ మమ్మల్ని పట్టించుకోవడంలేదని ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయం అందడం లేదని తూతూ మంత్రంగా ఎక్స్‌గ్రేషియా అందజేసి వదలేశారని బాధితులు నిరసన తెలిపారు. ఇప్పటికైనా కెసిఆర్ మమ్మల్ని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కొండగట్టు బాధితులు తెలిపారు. వీరికి కొడిమ్యాల మండల బిజెపి శాఖ మద్దతు తెలిపింది. మద్దతు తెలిపినవారిలో బిజెపి కొడిమ్యాల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి,సురుగు శ్రీనివాస్, నీలగిరి గంగారావ్, ఏలేటి నర్సింహారెడ్డి, మొగిలి మల్లేశం, రామచందర్‌రావు, కంచర్ల మనోజ్, బోగ రాకేష్, డబ్బు భూమరెడ్డి, గుంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లి దీవెనలతో పాడి పంటలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: ఎల్లమ్మ తల్లి దీవెనలతో తనుగుల గ్రామ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. గౌడ కులస్థుల ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని తనుగుల ఎల్లమ్మ తల్లి దేవాలయం, ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం జల బిందెలతో భక్తిశ్రద్ధలతో గౌడ శెట్టి పూజరుల విన్యాసాలతో డప్పుచప్పుళ్ళతో ఊరేగింపుగా బయలుదేరి గౌడ కుల దంపతుల చేతుల మీదుగా శ్రీ వనం ఎల్లమ్మ తల్లి, శ్రీకంఠ మహేశ్వర స్వామి, సురమాంబతల్లి, వనం మైసమ్మ తల్లికి జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఈటల మాట్లాడుతూ... ప్రతి కులానికి స్త్రీ మూర్తులను దేవతలుగా ఆరాధించే సంస్కృతి మన దేశంలో ఉందని అందుకే దేశంలో స్త్రీలను గౌరవించడం మన దేశ సంస్కృతి గొప్పతనం అని అన్నారు. అనంతరం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈటలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఈటలను గ్రామ గౌడ సంఘం నాయకులతో పాటు సర్వాయిపాపన్న మోకుదెబ్బ ( గౌడ సంఘం) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ బడుగు, బలహీన వర్గాల బిడ్డ బహుజనుల ఆత్మబంధువు ఈటల రాజేందర్ కు హుజురాబాద్ బహుజనుల అండగానే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, స్థానిక గౌడ సంఘం గ్రామ అధ్యక్షులు గట్టు మల్లయ్య గౌడ్, ఉపాధ్యక్షులు జక్కే రాములు గౌడ్, మాజీ సర్పంచ్ గట్టు రామచందర్ గౌడ్, జక్కే సంపత్ గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు తాళ్ళపల్లి శంకరయ్య గౌడ్, దొనికేల సంజీవ్ గౌడ్, జక్కే అశోక్ గౌడ్, జక్కే రవి గౌడ్, జక్కే లింగయ్య గౌడ్, జక్కే రాజయ్య గౌడ్, పంజాల వీరయ్య గౌడ్, గౌడశెట్టి పూజారులు సమ్మయ్య, గౌడ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి వితరణ

చొప్పదండి ప్రభతవార్త:



చొప్పదండి పట్టణంలో నూత నంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయానికి ఆలయ పూజ సామాగ్రిని వితరణగా అందిం చారు. ఈ మేరకు గుర్రం పద్మ ఆనందరెడ్డి దంపతులు ఇరువై వేల రూపాయల విలువైన పూజ సామాగ్రిని అందజేశారు. వారి కూతురు, అల్లుడు అనిషా రెడ్డి ఆదిత్యరెడ్డి దంపతులు ఇరువై వేల రూపాయలను అన్నదానానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, పుల్యాల లక్ష్మారెడ్డి, నేవూరి ప్రేమ్‌సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన జిట్టవేణి మోహన్ గతవారం రోజుల క్రితం అనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందాడు. ఈ మేరకు స్థానిక శ్రీ రామాంజనేయ ఆటో యూనియన్ సభ్యులు సోమవారం జిట్టవేణి మోహన్ కుటుంబ సభ్యులకు 4500 రూపాయలను ఒక బియ్యం బస్తాను యూనియన్ తరుపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అద్యక్షులు కర్ణశ్రీనివాస్ గౌరవ అద్యక్షులు ఉత్తం కుమార్, ప్రధాన

# రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతకు కలెక్టర్ అభినందన

**కరీంనగర్,ప్రభాతవార్త:** క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన దివ్యాంగుడిని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అభినందించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అవార్డులు అందించింది.క్రీడా విభాగంలో ప్రతిభ కనబరిచి వికలాంగుల కోటా కింద,జిల్లాకు చెందిన మహమ్మద్ ఫరూక్ అహ్మద్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు.ఫరూక్ వీల్ చైర్ క్రికెట్ విభాగంలో తెలంగాణ తరపున కెప్టెన్‌గా ఉన్నాడు.కరీంనగర్ నగరానికి చెందిన ఫరూక్ స్పోర్ట్స్ విభాగంలో ఈ అవార్డుకు ఎంపిక కావడంతో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్,ఫరూక్‌ను అభినందించారు.జిల్లాస్థాయి వికలాంగునికి అవార్డు రావడం పట్ల జెడ్పీ సీఈఓ ప్రియాంక,అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్,జిల్లా సంక్షేమ అధికారి సబిత, సూపరిండెంట్ శ్రీనివాస్,దివ్యాంగుల సంఘం బాధ్యులు వెన్నం



శ్రీనివాస్,జక్కం సంపత్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్,జిల్లా సంక్షేమ అధికారి సబిత,ఆర్డిఓ ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ రద్దు చేయాలి

**- ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి**
**- లక్ష రుపాయల రుణమాపి వెంటనే చేయాలి**
**- కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంత రావు**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రైతుల సమస్యలు పరిష్కరిస్తు,ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజి రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతు రావు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల సత్యనారయణ అధ్వర్యంలో రగుడు అంబెద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ ముట్టడి చేశారు.ఈ సందర్భంగా మాజి రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతు రావు మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరానికై రాష్ట్ర కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.రైతుల సమస్యల పరిష్కరంలో విపలం అయ్యిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు లక్ష రుపాయల రుణమాపి వెంటనే చేయడం జరిగిందన్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం రుణామాపి చేయడం లేదు,ముడు విడుతలుగా అంటు రైతులపై అధిక వడ్డి మోపుతుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే లక్ష రుపాయల రుణామాపి వెంటనే



చేయాలని,ధాన్యం కొనుగోలు ప్రకియా వెగవంతం చేయాలని అన్నారు. ధాన్యం డబ్బులను వెంటనే రైతుల ఖాతలో జమ చేయాలని అన్నారు.కొనుగోలు ప్రకియాలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.కలెక్టరేట్ ముట్డడిలో నాయకులకు పోలీసులకు ఉధృతికత చోటు చేసుకుంది. ఈ ధర్నలో జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాల్‌రాజ్,చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సూర దేవరాజ్,వేములవాడ ఇంచార్జి అది శ్రీనివాస్,పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మంగ కిరణ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.





# బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు రక్షణ ప్రధానం

**- ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు రక్షణ ప్రధానం అని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సోమవారం ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్‌లో రెండవ బదిలీ ఉద్యోగులకు జిఎం ఎ.మనోహర్ ప్రమాదాల నివారణపై అవగాహన నిర్వహించారు. నవంబర్ మాసంలో 100శాతం బొగ్గు ఉత్పత్తి సాధించిన ఓసిపి 3 ఉద్యోగులను ముందుగా అభినందించారు. సింగరేణి సంస్థ రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, కార్మికులు తప్పనిసరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ బొగ్గు ఉత్పత్తి చేపట్టాలని సూచించారు. జీరో ప్రమాదాలతో ఉత్తమ గనిగా ఓసిపి 3ని ముందు వరుసలో నిలపాలని ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ఎస్ఓటూజిఎం బి.రవీందర్,



ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, మెనేజర్ డి.రమేష్, రక్షణాధికారి భారత్ కుమార్, సంక్షేమాధికారి సురేందర్, ఫిట్ సెక్రటరీ బేతి చంద్రయ్య, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమ ణ తదితరులున్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధంగా రామగుండం పోలీస్ కమీషనరేట్

**- పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రూ.26కోట్ల వ్యయంతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన పోలీస్ కమీషన రేట్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని తెలంగాణ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా తెలిపారు. నూతనంగా నిర్మించిన రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయాన్ని రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. కమీషనరేట్‌లోని కమీషనర్ ఛాంబర్, అడిషనల్ డిసిపిల ఛాంబర్, కాన్ఫరెన్స్ హాల్, గ్రీవెన్స్ సెల్ హాల్, సిసి కెమరాల కమాండ్ కంట్రోల్ రూమ్స్, మీటింగ్ హాల్, రిసెప్షన్ కౌంటర్, కమీషనర్ కార్యాలయ వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది రూమ్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు





చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలోనే సిఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. మిగిలిన చిన్న చిన్న పనులుంటే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐలు మధూకర్, శ్రీధర్, విష్ణు ప్రసాద్, సిసి శ్రవణ్ కుమార్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ శ్రీనివాస్, డిఈ విశ్వనాథ, ఎఈ వినయ్ కుమార్ ఉన్నారు.

# అల్ఫోర్స్‌లో మహిళ డిగ్రీ కళాశాలలో కామర్స్ క్లబ్ ఏర్పాటు



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** వ్యాపార,వాణిజ్య రంగంలో పోటిని తట్టుకునే విధంగా విద్యార్థినీలను తీర్చిదిద్దడం కోసం కామర్స్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అల్ఫోర్స్ మహిళ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి అన్నారు.సోమవారం కరీంనగర్‌లోని అల్ఫోర్స్ మహిళ డిగ్రీ,పీజి కాలేజిలో కామర్స్ క్లబ్‌ను ప్రారంభించి,క్లబ్ లోగోన్ ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కామర్స్ రంగంలో ఉన్న వివిధ పరిశోధనలు,ఆర్థిక రంగంలో కామర్స్ యొక్క పాత్రను విద్యార్థినీయులకు వివరించారు.అల్ఫోర్స్ యాజమన్యం విద్యార్థుల నైపుణ్యతను, సామర్థ్యలను పెంపొందించుకోడానికి ఎల్లవేలలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,కామర్స్ అధ్యాపక బృందం, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక నాటక మహోత్సవంలో పారమిత విద్యార్థుల ప్రతిభ



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** భారతదేశ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విశ్వేస్వరయ్య ఇండస్ట్రియల్, టెక్నాలాజికల్ మ్యూజియం బెంగుళూరు వారు డిసెంబర్ 1,2 తేదిలలో నిర్వహించిన వైజ్ఞానిక నాటక మహోత్సవంలో పారమిత విద్యార్థులు పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటిల్లో 33 జిల్లాలోని విద్యార్థులు పాల్గొనగా, పారమిత పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. నాటక ప్రదర్శనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను, విద్యాసంస్థల అధినేత డాక్టర్ ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రష్మీత, అనుకర్‌రావు, ప్రసాద్, వినోద్‌రావు అభినందించారు.

# సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**ప్రభాతవార్త,గంగాధర:** గ్రామస్థాయి కార్యకర్త నుండి నియోజకవర్గ బాధ్యుల వరకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు, గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన నివాసంలో సోమవారం ఆరు మండలాల ప్రజాప్రతినిధులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గం నుండి 30వేల మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.జనాన్ని తరలించడానికి 3వందల బస్సులు,5వందల కార్లు,5వందల ఇతర వాహనాలలో తరలించాలని సన్నాహ ం చేస్తునట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ముఖ్యనాయకులు జనాన్ని తరలించడానికి బాధ్యత తీసుకోవాలని సూచించారు.ఈసమావేశంలో ఆరు మండలాల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుబ్బ మల్లన్న దేవాలయాన్ని కొమురవెల్లి దేవాలయంగా తీర్చిదిద్దుదాం



- మల్లిఖార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట దుబ్బ మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని కొమురవెల్లి మల్లిఖార్జున స్వామి దేవాలయంలా తీర్చిదిద్దుతామని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో ఉన్న దుబ్బామల్లన్న ఆలయంలో మల్లన్న పట్నాల కార్యక్రమానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరై పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేవాలయం అత్యంత శక్తివంతమైన దేవాలయం అని అన్నారు. వందల సంవత్సరాల నుండి ఇక్కడ పట్నం కార్యక్రమం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేవాలయం కోసం ఇప్పటికే 4 కోట్లతో రోడ్డు, కళ్యాణమండపం, గెస్ట్ హౌజ్ నిర్మించామని, కొమురవెల్లి లాగా అభివృద్ధి చేస్తామన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ఇక్కడి మిగిలిపోయిన పనులు అన్ని పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ మొక్కలు చెల్లిస్తే అనుకున్న కార్యాలు నెరవేరుతాయి అని ప్రజల నమ్మకం అని తెలిపారు. పట్నాల సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, బిజెపి జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఆరెల్లి జ్యోత్స్న శ్రీనివాస్, ఎండి. షఫీఖాన్, గురుకుల సాంబయ్య, కొమ్ము అశోక్, తిరుపతి, శ్రీనివాస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ముగిసిన గీతా జయంతి ఉత్సవాలు





**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజ రాజేశ్వరస్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న గీతా జయంతి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఉత్సవాల సందర్భంగా గత మూడు రోజుల నుండి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజు స్వామివారికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం గావించారు. ఆలయంలోని నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భగవద్గీత పారాయణం చేశారు. ఉత్సవాలలో భాగంగా మూడు రోజులుగా ఆలయంలో హోమాలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన పూర్ణాహుతితో ఉత్సవాలు ముగిసాయి.

## దుబ్బ మల్లన్న దేవాలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

- మల్లిఖార్జున స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట దుబ్బ మల్లిఖార్జున స్వామి దేవాలయాన్ని సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి మల్లిఖార్జున స్వామి పట్నాలలో పాల్గొని మొక్కులు చెల్లించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలో ఉన్న దుబ్బమల్లన్న ఆలయంలో మల్లన్న పట్నాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించారు. ఆయనకు ఒగ్గు పూజారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేవాలయం అత్యంత శక్తివంతమైన దేవాలయం అని, కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంలా భక్తులు భావిస్తారని అన్నారు. వందల సంవత్సరాల నుండి ఇక్కడ పట్నం కార్యక్రమం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భక్తులకు అన్ని సౌకర్యాలు



కల్పిస్తామని అన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో ఇక్కడ మిగిలిపోయిన పనులు అన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ దేవాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. స్వామి వారి ఆశీర్వాదంతో ఇక్కడ మిగిలిపోయిన పనులు అన్ని పూర్తి చేస్తామన్నారు. ఇక్కడ మొక్కులు చెల్లిస్తే అనుకున్న కార్యాలు నెరవేరుతాయని ప్రజల నమ్మకం అని తెలిపారు. పట్నాల సందర్భంగా ప్రజలకు భక్తుల అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిసెంబర్ 7న ముఖ్యమంత్రి కెసిఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం,జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామ శివారులో బహిరంగ సభ సందర్భంగా సభా స్థలాన్ని పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.సభా స్థలాన్ని పరిశీలించిన అనంతరం సభ ఏర్పాట్ల పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత వ్యక్తులను ఆదేశించారు.

# జగిత్యాలలో జరిగే సీఎం సభను విజయవంతం చేయాలి

- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** జగిత్యాలలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ పట్టణ, అర్బన్, రూరల్, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబర్ 7వ తేదీన జగిత్యాల కలెక్టరేట్, ఇతర కార్యాలయాల్ని ప్రారంభించి తర్వాత జరిగే సభకు సంబంధించి జన సమీకరణకు నియోజకవర్గం నుండి వేల సంఖ్యలో తరలిరావాలని ప్రజాప్రతినిధులు, నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ ఉందని, కేంద్రానికి అనుకూలంగా లేని రాష్ట్రాలపై దాడికి దిగుతోందన్నారు. దీనిని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొందామన్నారు. రాజకీయక పరిస్థితుల దృష్ట్యా దేశ రాజకీయాలు మలుపు తిరిగే దశలో ఉన్న నేపథ్యంలో సభ వుంటుందన్నారు. కథలాపూర్, మేడిపల్లి మండల ప్రజలు ప్రధానమైన సాగునీటి సమస్యపై ఆరోజు సీఎం కేసీఆర్ ద్వారా శుభవార్తతో పాటు గ్రామాలకు నిధులు వచ్చే శుభవార్త వింటారన్నారు. సెస్‌ను కాపాడుకుని మనమందరం పునరంకితమై వినియోగదారులకు పరిపూర్ణమైన సేవ చేయడం కోసం పారదర్శకంగా పనిచేసే అభ్యర్థులను ఎన్నుకొని సెస్‌ను తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాలకు ఒక దిక్సూచిగా చూపుదామన్నారు. వినియోగదారుల ఆంక్షలు, హక్కులు నెరవేరేది సహకార సంఘాల్లో మాత్రమేనని, సహకార సంఘం ఉన్నచోటే వినియోగదారులకు న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తోందని కానీ సెస్‌ను చేయలేదన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. పార్టీలో నెంబర్ ఒకటి రెండు వుండవని సేవలే ఉంటాయన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిపై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, వారికి ప్రజలను మోసం చేసి అధికారం కోసం తాపత్రయం తప్ప ప్రజలకు సేవ చేసే ఉద్దేశం లేదన్నారు. ప్రజలకు వారిని ఎక్కడ ఉంచాలో తెలుసన్నారు. ఎవరి జాగాలో వారు ఇండ్లు కట్టుకునే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, దళితబంధు కూడా 1500 మంజూరయ్యాయని, మొదటి విడతలో మరో 500 పారదర్శకంగా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, భారీ బహిరంగ సభ వేములవాడ నియోజకవర్గ పరిశీలకులు నారదాసు లక్ష్మణరావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపిపిలు బూర వజ్రమ్మ, బైరగోని లావణ్య, జడ్పీటీసీలు యేష వాణి, మ్యాకల రవి, మార్కెట్ కమిటీ చైర్మనుల మిర్యాల ప్రభాకర్‌రావున ఏనుగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గడ్డం హన్మాండ్లు, ఏనుగు మనోహర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, గోస్కుల రవి, ఊరడి ప్రవీణ్, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారంకు కృషి

- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణిలో సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఎస్అండ్ పిసి డిపార్ట్‌మెంట్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం సింగరేణిలో పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది స్థానంలో సిఐఎస్ఎఫ్‌ను ప్రవేశ పెడితే ఎఐటియుసి అడ్డుకొని ఎస్అండ్‌పిసిని కొనసాగించే విధంగా పోరాటాలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాబోయే గుర్తింపు ఎన్నికల్లో ఎన్నిటియు గెలిచిన తరువాత సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని చెప్పారు. సింగరేణికి బొగ్గు బ్లాక్‌ల టెండర్ ప్రక్రియను రద్దు చేసి సంస్థకు ఇవ్వాలని, లేకపోతే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆరెల్లి పోశం, రెడ్డి వెంకటస్వామి తదితరులున్నారు.



# ఫోర్ స్టార్ కేటగిరీలో జిల్లాకు మొదటి ర్యాంకు రావడం గర్వకారణం

## - ఎంపీపీ పడగల మానస



తంగళపల్లి, ప్రభాతవార్త : స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వంచే ప్రకటించబడే ఫోర్ స్టార్ కేటగిరీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మొదటి ర్యాంకు రావడం మన జిల్లాకే గర్వకారణమని ఎంపిపి పడిగెల మానస రాజు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి కేకు కట్ చేసి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు కలిపి ఓడిఎఫ్ మోడల్ కేటగిరి ప్రకటించినందుకు గాను, నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫోర్ స్టార్ రేటింగ్‌లో జిల్లాకు మొదటిస్థానం వచ్చిందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జిల్లాకు మొదటి ర్యాంకు వచ్చిన విషయాన్ని స్వయానా కేంద్ర జల జీవన్ మిషన్ మంత్రిత్వశాఖ వెల్లడించిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 75 నుంచి 100 శాతం స్కోరు వచ్చిన జిల్లాలకు ఫోర్ స్టార్ రేటింగ్ ఇస్తారని, సిరిసిల్ల జిల్లా బెస్ట్ లైన్ ఓడిఎఫ ప్లస్‌లో 99.37 శాతం, ప్రస్తుతం ఓడిఎఫ్‌లో 99.53 శాతం, డెల్టా అచీవ్‌మెంట్లో 76.19 శాతం స్కోరు సాధించి తొలి ర్యాంకు దక్కించుకుందని అన్నారు. ఓడిఎఫ్ ప్లస్ మోడల్‌లో అత్యధిక గ్రామాలు ఉన్న జిల్లాలను ఎంపిక చేస్తారని, గ్రామాల్లో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి, అన్ని ప్రభుత్వ సంస్థల్లో మరుగుదొడ్ల వినియోగం, తడి, పొడి చెత్త సక్రమ నిర్వహణ, కంపోస్టు షెడ్ల నిర్వహణ ఆధారంగా, ఓడిఎఫ్ మోడల్‌కు ఎంపిక చేస్తారని, ఇక స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 అవార్డుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశంలోనే మొదటి ర్యాంకు రావడంతో, మంత్రి కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరంతరం సహకారం వల్లనే ఇది సాధ్యమైందని, రాజన్న సిరిసిల్ల జిల్లా గతంలో కూడా జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్నదని, మంత్రి కేటీఆర్, అధికారుల సహాయంతో మరిన్ని కేటగిరీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను దేశంలోనే అన్ని కేటగిరీలలో ముందు ఉంచడానికి మా ప్రయత్నం ఎప్పుడు కొనసాగుతూనే ఉంటుందన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో తంగళపల్లి మండలాన్ని ముందు వరుసలో ఉంచి నందుకు మండల అధికారులను, ప్రజాప్రతి నిధులను ఎంపీపీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, మండల పరిషత్ సూపరిండెంట్ విజయేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు కోడి అంతయ్య, కర్కొబోయిన కుంటయ్య, ఏపీవో నాగరాజు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కస్బేకట్కూర్‌లో ప్రపంచ (మృతిక) నేల దినోత్సవం

## - కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త**

ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని కస్బేకట్కూర్ రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ వ్యవసాయ కళాశాల సిరిసిల్లవారు ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని వ్యవసాయశాఖ వారి సమన్వయంతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటగా కళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ జీపీ సునందిని ప్రారంభోన్యాసం చేసి నేల ఆరోగ్య ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం డాక్టర్ మాధవి అసిస్టెంట్ ప్రొఫెసర్(నేలలు, రసాయనధర్మశాస్త్రం) మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ టి.అరుణ్‌బాబు వానపాముల ద్వారా తయారు చేసుకునే ఎరువుల తయారీ పద్ధతిని వివరించారు. అలాగే అలవాల ఉమారాజశేఖర్ వ్యవసాయ రంగంలో సూక్ష్మజీవుల పాత్ర, జీవన ఎరువుల పాత్ర గురించి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీన్ సునందిని మట్టి పరీక్షల కోసం మట్టి నమూనాను ఎలా సేకరించాలి అనే దానిని ప్రదర్శించి చూపించారు. ఏఈఎల్పి విద్యార్థులు పచ్చిరొట్ట పంట ఎరువులు, సేంద్రియ ఎరువుల గురించి, జీవన ఎరువుల గురించి, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పడిగెల మానస రాజు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొమ్మిరెడ్డి రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి సందీప్, ఏఈవో చంద్రప్రకాష్, రైతులు సతీష్, సంపత్, మండేపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేలతల్లి చల్లగుంటేనే మనమూ చల్లగా ఉంటాం



## - వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య

రుద్రంగి, ప్రభాతవార్త : నేలతల్లి చల్లగుంటేనే మనమూ చల్లగా ఉంటామని, నేలలు సకల పోషకాలతో సజీవంగా ఉంటేనే మనం పండించే ఆహారంలోనూ పోషకాల లోపం లేకుండా ఉంటుందని వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య అన్నారు. సోమవారం మానాల క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయ విస్తరణాధికారి వెంకటరామమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సర్పంచ్ మానస పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సహజ వనరుల్లో నేల అతి ముఖ్యమైనదని సమస్త జీవరాశుల మానవాళి మనుగడ ఈ నేలపైనే ఆధారపడి ఉందన్నారు. భూమి సారవంతంగా ఉన్నప్పుడే పంటలు బాగా పండుతాయని తద్వారా వ్యవసాయం లాభసాటిగా మారి అన్నదాతలు ఆర్థిక పురోగతి సాధిస్తారన్నారు. రైతు బాగుంటేనే అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. నేల స్వభావాన్ని పరిరక్షించుకునేందుకు 2013 నుంచి ప్రతియేటా డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా నేలల దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ జక్కు లింగారెడ్డి, జక్కు వంశీ, పీసరి రవీందర్, బాధనవేని వెంకటేష్, శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కార్యాలయం ఎదుట సిపిఐ నాయకుల రిలే నిరాహార దీక్ష



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ(టెక్స్‌టైల్ పార్కు)లో అసంపూర్తిగా ఉనన ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసి రుణ సదుపాయం కల్పిస్తూ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరావ్త హౌసింగ్ బోర్డులో అవకతవకలు జరిగాయని దానిని రద్దు చేయడంతో లబ్ధిదారులు తమ తమ ఇండ్లను పూర్తిగా కట్టుకోలేక మధ్యలోనే వదిలేశారన్నారు. ఇప్పుడు వారికి ఉండడానికి ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ నానా అవస్థలు పడుతున్నారన్నారు. నిరుపేదలైన వీరికి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను నిర్మించుకోవడానికి ప్రభుత్వమే రూ.5 లక్షలు ఇవ్వాలని, లబ్ధిదారుల తరపున ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల నాయకులు సోమ నాగరాజు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 7వ తేదీన జరిగే కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు సిరిసిల్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున యువకులు, విద్యార్థులు కదిలి సభను విజయవంతం చేయాలని కోరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఎనిమిదిన్నర సంవత్సరాల్లోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్‌కు అందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సికిందర్, శ్రీనివాస్, సంపత్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలి

## - ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతు వేదికలో తంగళపల్లి క్లస్టర్ పరిధిలో గల గ్రామాల రైతులతో కలిసి నేలల పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్యాక్స్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ భూసారాన్ని పరిరక్షించి భూములను కాపాడుకోవాలని రైతులను కోరారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సరఫరా చేసే జీలుగు, జనుము విత్తనాలు రైతు భూముల్లో సాగు చేసి భూసారాన్ని పెంచుకోవాలని సూచన చేశారు. రైతుల పొలాల వద్ద వర్మి కంపోస్ట్, ఘన జీవామృతము, ద్రవ జీవామృతము తయారుచేసి వాడాలని తెలిపారు. భూముల్లో ఉండే ఫాస్ఫరస్‌ను కరిగించే బ్యాక్టీరియాని వాడి భూమిని కాపాడుచూ పంట దిగుబడి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షులు



దోర్నాల జయరాంరెడ్డి, ఏఈవో ఎ.కరుణాకర్, క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మానుపాటి సురేష్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఎస్‌టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మానుపాటి సురేష్‌ను నియమించారు.




జమ్మికుంట పట్టణానికి చెందిన మానుపాటి సురేష్ చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను అమలు పరుస్తున్నందున తన సేవలను గుర్తించి సోమవారం జిల్లా ఉపాధ్యక్షుడిగా డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రావణ్ నాయక్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను పాటిస్తామని, పెద్దలు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, పత్తి కృష్ణా రెడ్డి, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఆదేశాలు పాటిస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నా నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం కృష్ణకు



దళిత బంధు పథకం ద్వారా మంజూరైన టెంట్ హౌస్ యూనిట్‌ను సోమవారం రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. అనంతరం ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి డప్పు చప్పుళ్ళతో ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ తిరుపతి, ఎంపిటిసి రమేష్, టిఆర్ఎస్ నాయకులు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనుల వేలానికి నిరసనగా ఐఎన్‌టియుసి నిరసన

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థకు చెందాల్సిన బొగ్గు గనుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలానికి పెట్టాయని ఆరోపిస్తూ ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రం చేపడుతున్న బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా, ఎంఎండిఆర్ బిల్లుకు సహకారం అందించిన టిఆర్ఎస్ పార్టీకి నిరసనగా ఐఎన్‌టియుసి సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని, బొగ్గు గనుల ప్రైవేటీకరణకు యత్నిస్తుందని, సింగరేణిలో 11వ వేజ్‌బోర్డు పరిష్కారం కాకుండా డిపిఇ గైడ్‌లైన్స్ ఇచ్చిందని, 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి పూర్తిగా కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. కేంద్రం చేపడుతున్న ఈ చర్యలను బయటకు వ్యతిరేకిస్తూ, లోపల మాత్రం తెరాసా పార్టీ మద్దతు పలుకుతుందని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చర్యలను మానుకోవాలని, వేలాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీపతి గౌడ్, గడ్డం క్రిష్ణ, వికాస్ యాదవ్, దాస్, తైశాన్ శ్రీనివాస్, సదానందం, సాగర్, గుడేటి శ్రీనివాస్, అన్వష్, రాజేశం, తాళ్ల కుమార్, సంపత్, పృథ్వీ, వెంకటేష్, తదితరులున్నారు.

## ఫార్మసీ నూతన విద్యార్థులకు అవగాహన



*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, వాగేశ్వరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్స్ నందు బి ఫార్మసీ, ఫార్మడి కోర్సుల్లో చేరిన నూతన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గండ్ర శ్రీనివాస్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఫార్మసీ రంగానికి ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని, విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ కళాశాలలో ఉన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫార్మసిస్టులుగా రూపొందాలని సూచించారు. అదే విధంగా కోవిడ్ సమయంలో ఫార్మసీ ప్రాముఖ్యత చాలా ఉందని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి తక్కువ ధరకు మంచి మందులను తయారు చేసి దేశంలోని పేదవారికి అందుబాటులోకి తేవాలని సూచించారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తప్పకుండా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ యం. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రామ కృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి 21 వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన

*మల్యాల, ప్రభాత వార్త:*

ఈనెల 6 నుండి 21 వరకు మల్యాల మండలంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చిలువేరు నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆరోగ్య కేంద్రంలోకి సిబ్బందికి 14 రోజులు కుష్టు వ్యాధి కార్యక్రమం సందర్భంగా వ్యాధిగ్రస్తులు గుర్తింపు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఆశ కార్యకర్త ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి సమాచారాన్ని ఆరోగ్య కేంద్రానికి సమర్పించాలన్నారు. శరీరంపై తెల్లని లేదా రాగి రంగు గల మచ్చలు స్పర్శలేని మచ్చలు నరాల వాపు, అంగవైకల్యం వంటి లక్షణాలు కలిగిన వారిపై నిర్ధారణ జరిపి వారి జాబితాను తయారు చేసి చికిత్స అందజేయడం జరుగుతుందని వైద్యాధికారి చిలువేరు నరేష్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలన ధ్యేయ్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎంవో దేవ్ సింగ్, సూపర్‌వైజర్ సునంద, హెచ్‌ఈవో జగదీశ్వర్, పిహెచ్ఎన్ నాగలక్ష్మీతో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు నేలను పరిరక్షించేందుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా రైతు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏడిఏ శ్రీనివాస్, ఏఈఓ భావనలు పాల్గొని మాట్లాడుతూ.... రైతులు వ్యవసాయ రంగంలో రసాయన ఎరువులను వాడకాన్ని తగ్గించి, వాటి స్థానంలో సేంద్రియ ఎరువులను ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా సేంద్రియ ఎరువుల తయారీ, వినియోగంపై ప్రతి ఒక్క రైతు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. వ్యవసాయ భూముల్లో పచ్చిరొట్ట, జీలుగు వంటి విత్తనాలను నాటుకోవాలని దీనితో భూమిలో భూసారం పెరిగి, అధిక పంట ఉత్పత్తికి తోడ్పడుతుందని, భూమిపర్యావరణ పరిరక్షణకు సహాయ పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతు సామాజిక బాధ్యతగా సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీనివాస్, ఏఈఓ భావనలతో పాటు రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## మంథని నుండి మల్లన్న గుడి వరకు బస్సు ప్రారంభం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలోని ఓదెల శ్రీ మల్లిఖార్జున దేవస్థానానికి మంథని డిపో నుండి ప్రత్యేక బస్సు శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి ప్రతి రోజు మూడు ట్రిప్పులు నడుపుటకు సహకరించిన ఆర్టీసీ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఓదెల మండలంలోని కొమురె గ్రామంలో బస్సును రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కొమురె గ్రామానికి చెందిన ఆర్టీసి అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు దేవస్థానానికి ప్రత్యేక బస్సు వేసినందుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, నాయకులు ఐరెడ్డి కిషన్ రెడ్డి, మూల సంపత్ రెడ్డి, పలకల కోమారెడ్డి, శ్రీమంతుల వీరభద్రం, గోలి రాజిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్య దర్శి మధు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్సీ

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వాడవాడలా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలు తెలుసుకుంటూ గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమయ్యే సదుపాయాలు కల్పించే విధంగా పనిచేయాలని వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్ స్వామిలకు సూచించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ భాను చందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఇంద్రవెల్లిలో ఆదివాసీల అస్తిత్వ పోరు గర్జనను విజయవంతం చేయాలి

*బోథ్, ప్రభాతవార్త:*



ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిసెంబర్ 9న నిర్వహించ తలపెట్టిన పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బోథ్ మండల అధ్యక్షులు కుర్మే రాజన్న అన్నారు. సోమవారం మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా సలహాదారు పంద్రం శంకర్ మాట్లాడారు. ఆదివాసీ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల కార్యదర్శి దుర్వ విశ్వేశ్వర్‌రావ్, గ్రామ పటేల్ తొడసం నిలకాంత్‌రావ్, ఆత్రం దేవ్‌రావు, దేవరి సిడాం నారాయణ కొత్తపల్లి పటేల్, కనక గంగారాం, కనక అమృత్‌రావ్, తొడసం గోపాల్‌రేండ్ల పల్లి కొత్తపల్లి నక్కలవాడ, లక్ష్మీపూర్ గ్రామల పటేల్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



మండలంలోని కోడద్ గ్రామంలో సోమవారం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామ పంచాయతీల ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆనంద్ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, అధికార ప్రతినిధి కిరణ్, టీఆర్ఎస్ అధ్యక్షులు మగ్గిడి ప్రకాష్, అబ్దుల్లా శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నేల మృత్తిక దినోత్సవం

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



ప్రపంచ నేల మృత్తిక దినోత్స వాన్ని పురస్కరించుకొని తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు నేల గురించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వ్యవసాయాధికారి, నాయకులు మాట్లాడుతూ భూమిని సారవంతం చేయడానికి గాను రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గిస్తూ సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్‌యాదవ్, మండల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, అధ్యక్షులు గోక జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ గౌరమ్మ, వెంకట్ యాదవ్, ఏఈఓ సౌజన్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేలపై రైతులకు అవగాహన

*బోథ్, ప్రభాతవార్త:*

మండలంలోని పట్నాపూర్ రైతు వేదికలో ప్రపంచ మృత్తిక (నేల)దినోత్స వాన్ని పురస్కరించుకొని క్లస్టర్ పరిధిలోని రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి కె. శ్యామ్ న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడారు. నేలను సంరక్షణ చేయడానికి రైతులు అందరు అవగాహన కలిగి ఉండాలని ప్లాస్టిక్ వాడకం ఎరువులు మందుల వాడకాన్ని తగ్గించి నేలను కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సమితి పట్నాపూర్ ఉపాధ్యక్షులు అప్క రాజు, మాడావి బాపురావు, మెస్రం రాములు, తొడసం నిలకాంత్‌రావ్, తొసడం గోపాల్, సెక్రటరీ మితున్ కిషన్, శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మృత్తిక ప్రపంచ నేల దినోత్సవం

*గుడిహత్నూర్, ప్రభాతవార్త:*



మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక నేల దినోత్స వం సందర్భంగా సోమవారం రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏడీ రేవతి మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులను వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయన ఎరువులను మోతాదులో వాడాలని రైతులకు తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకొని మంచి విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, సర్పంచ్ జాదవ్ సునీత రమేశ్, ఎంపీటీసీ సవిత, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బూర్ల లక్ష్మీనారాయణ, ఏఈఓ వెంకట్‌రావు , రైతులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ కోసం రూ.5లక్షల మంజూరుకు హామీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త*



ఇటీవల తలమడుగు మండల విలేకరుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు విలేకరులు కలిసి సోమవారం ఆదిలాబాద్‌లోని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అర్హులైన వారికి దళిత బందు ఇప్పించాలని, తలమడుగు మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవనాన్ని కట్టించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే బాపురావు సానుకూలంగా స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు స్తానని , ప్రెస్‌క్లబ్ భవనానికి రూ.5లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నరేష్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, కోశాధికారి తిరుపతి, గౌరవాధ్యక్షులు అడెల్లు, సలహాదారుడు చిన్నన్న, టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, ప్రకాష్, విలేకరుల సంజీవ్, మహేందర్, రవికాంత్, దయాకర్, శ్రీనివాస్, అశోక్, అరవింద్, నగేష్, సుదర్శన్, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

*నేరడిగొండ,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని భవిత కేంద్రం (దివ్యాంగుల పాఠశాల)లో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. భవిత కేంద్రం ద్వారా



పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులుగా వచ్చిన వారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి భూమారెడ్డి, ఎంపీపీఎస్ నేరడిగొండ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు అనిత, భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎం. భూమన్న, జె. భూమన్న, పిల్లలు ఉన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## అధ్యక్షుడిని సన్మానించిన బండి సంజయ్

*సిరికొండ, ప్రభాతవార్త:*



నిర్మల్ జిల్లా మామడలో కొనసాగుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పాదయాత్రలో సోమవారం సిరికొండ బీజేపీ మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్‌ను బండి సంజయ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, సర్పంచ్ రఘురాం, కోఆప్షన్ సభ్యులు మాణిక్‌రావు, రాంపూర్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్ పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
మంచిర్యాల జిల్లా: దండేపల్లి, జైపూర్, భీమారం, వేమనపల్లి, రామక్రిష్ణాపూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, తాండూర్
ఆసిఫాబాద్ జిల్లా: ఆసిఫాబాద్ , సిర్పూర్ (యు), రెబ్బెన, లింగాపూర్
నిర్మల్ జిల్లా: మామడ, కడం, బైంసా, కుంటాల, సోన్
ఆదిలాబాద్ జిల్లా: ఉట్నూర్, బేల, గుడిగూడ, తలమడుగు, మావల, బజార్ హత్నూర్
సంప్రదించాల్సిన చిరునామా
జాగు వెంకటరత్నం
రిజనల్ మేనేజర్, వరంగల్
సెల్ : 8008003364, 7780374921
బ్యూరో ఇంఛార్జి
సెల్ : 8886180180

# మృత్తిక దినోత్సవం సందర్భంగా రైతుకలు అవగాహన



ముథోల్,ప్రభాతవార్త :
ముథోల్ మండలంలో ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముథోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల రైతు వేదికలో అధికారులు రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ రంఘంలో మృత్తిక(నేల) యొక్క పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనాలు, క్రిమి సంహారక మందులు వాడకం వల్ల మృత్తిక నేల సామర్థ్యాన్ని కోల్పోతుందని అన్నారు. రసాయనాల ద్వారా భూమిలో ఉన్నటువంటి వానపాములు, సిలింద్రాలు, సూక్ష్మజీవులు చనిపోతున్నాయని అన్నారు. దీంతో నేల నిస్సారం అయి పంట దిగుబడులు తక్కువగా వచ్చే అవకాశాలుంటాయని అన్నారు. రైతు లందరూ సేంద్రీయ ఎరువులు ప్రోత్సాహంతో వ్యవసాయం చేయాలని కోరారు. అనంతరం ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సేంద్రీయ వ్యవసాయం, దాని ప్రాముఖ్యత, రసాయన ఎరువుల వల్ల ఏర్పడే పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డి.కార్తిక్, ముథోల్ మండల వ్యవసాయాధికారి అజ్మీరా భాస్కర్ నాయక్, ఏఈఓలు సిరాజ్, ప్రవీణ్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పాఠశాల ప్రధాచారార్యులు సారధి రాజు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో మున్సిపల్ ఉద్యోగాలకు డబ్బులు వసూళ్లు

**- కేసీఆర్ అరాచక, కుటుంబ పాలనకు చరమగీతం పాడుతాం**
**- టీఆర్ఎస్ అవినీతి, భూ కబ్జాలను బయటపెడుతాం**
**- లక్ష్మణచాంద ప్రజా సంగ్రామ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్**



లక్ష్మణచాంధ, ప్రభాతవార్త :
8వ రోజు ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా సోమవారం నిర్మల్ మండలం నుంచి లక్ష్మణచాంద మండలం కనకాపూర్ గ్రామం వరకు బీజేపీ రాష్ట్ర చీఫ్ బండిసంజయ్ పాదయాత్ర కొనసాగింది. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ కేసును రీ ఓపెన్ చేయాల్సిందేనని అన్నారు. కేసీఆర్ కుటుంబానికి డ్రగ్స్ దందాతో లింకు ఉందని మండిపడ్డారు. నిర్మల్ పట్టణంలోని మున్సిపల్‌లో ఉద్యోగాల కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు అక్రమంగా కోట్ల రూపాయలను వసూలు చేశారని మండిపడ్డారు. ప్రజల సమ స్యలను తెలుసుకుని, పరిష్క రించే ందుకు మీ ముందుకు వచ్చామన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాల మేరకు ఈ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నామన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్, టీఆర్ఎస్ నాయకుల అవినీతిని, భూ కబ్జాలను భయటపెడు తామన్నారు. లిక్కర్ దందాలో సిబిఐ విచారణకు వెళ్తే అరెస్ట్ అవడం ఖాయమని ఎంఎల్‌సి కవిత భావిస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి అవినీతి చిట్టా తన దగ్గర ఉందని, పిచ్చపిచ్చగా మాట్లాడితవ అంతు చూస్తామని హెచ్చరించారు. లిక్కర్ దందాలో విచారణకు హాజరై తమ నిజాయితీని నిరూపించుకోవాలని అన్నారు. కేసీఆర్ కుటుంబం అక్రమంగా లక్షల కోట్ల రూపాయలను దండుకున్నారని, బీజేపీ అధికారంలోకి రాగానే అన్ని బయటపెడుతమని అన్నారు. కొన్ని గ్రామాల్లోకి పాదయాత్ర రాలేకపోతున్నామని, మళ్లీ తప్పకుండా వస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సోయంబాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు అప్పాల గణేష్ చక్రవర్తి, రావుల రాంనాథ్, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, అయ్యన్నగారి భూమయ్యయ, మెడిసెమ్మ రాజు, అనిల్, రంజిత్, గంగాధర్, బాపయ్య, విటల్, బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

**- నలభై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాం**
**- సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**
**- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**



నిర్మల్, ప్రభాతవార్త :
బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని, వారిలా మేము తిట్టదలచుకోలేదని, మాకు సంస్కారం ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మేము నలభై ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నామని, ఏనాడు వ్యక్తిగత దూషణకు దిగలేదని అన్నారు. నోటికి ఎంతవస్తే అంత మాట్లాడుతారా అని బండి సంజయ్‌పై మండిపడ్డారు. నిన్నటి సభలో బూతులు తప్పా ఏం మాట్లాడారు, బీజేపీ నేతలు తమ భాషను మార్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. కులం, మతం అడ్డుపెట్టుకుని మీలా రాజకీయాలు చేస్తలేమన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పే ధైర్యం ఆ పార్టీ నాయకులకు ఉందా ఇని ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ నాయకులు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలన్నారు. కేంద్రం తెలంగాణకు చేసింది గోరంతైతే దాన్ని కొండంతలు చేసి ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తు న్నార న్నారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్ రూమ్‌లను కేటా యించా మన్నారు. అసత్య ఆరో పణలు మానుకోవాలన్నారు. ద మ్ముంటే ఆధారాలు చూపించా లన్నారు. నిర్మల్‌కు ఏం చేశారో చెప్పడని, భారీ వర్షాలు వస్తే నిర్మల్ పట్టణంలో వరదలు వస్తే ముంపు ప్రాంతాల ప్రజలకు ఒక్కపైసా అన్న ఇచ్చిందా అని, కక్షసాధింపు రాజకీయాలు మా ఇంట వంట లేదన్నారు. ప్రతిపక్షాలను వేధించడం మా నైజం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ అన్నారు సోమవారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరకాస్తులను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 10 వివిధ రకాల దరఖాస్తులు వచ్చాయని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని అన్నారు. వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలన్నారు. ప్రజావాణి ద్వారా మరింత వేగంగా సేవలు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



# ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం

నేరడిగొండ,ప్రభాతవార్త:
ప్రపంచ మృత్తిక (నేలల) దినోత్సవ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ ద్వారా ఏడు రైతు వేదికలలో వ్యవసాయ అధికారులు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేల యొక్క ప్రాముఖ్యత గురించి రైతులకు తెలిపారు. ఈసందర్భంగా మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ గడ్డం భీమ్‌రెడ్డి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన పంట భూములను అందించాలన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడారు. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఈనెల 6 నుంచి సాయిలింగ జాతర

**ముస్తాబైన ఆలయం**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని సాయిలింగి గ్రామంలో సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవ కార్యక్రమాలు ఈనెల 6,7,8 తేదీలలో జాతరను జరుపుకుంటామని స్థానిక సర్పంచ్ జంగాల రేవతి పోచ్చన్న ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీన దేవతా స్థాపన అగ్ని ప్రతిష్ట సామూహిక యజ్ఞం. 7న సాంస్కృతి కార్యక్రమాలు, 8న పూర్ణహుతి, అన్న సంతర్పణ, సాయిబాబా రథోత్సవం ఉంటుందని ఆలయ పంతులు తెలిపారు. ఈవారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రామస్తులు, పలువురు సాయిబాబా భక్తులు 21రోజుల పాటు సాయిబాబా మాలను వేసుకొని దీక్షలు పడతారు. చివరి రోజు సాయిబాబా రథోత్సవం తర్వాత దీక్షలను విడుస్తారు. ఈ వార్షికోత్సవాలకు గాను ఆలయాన్ని రంగురంగుల లైట్లతో ఆలయాన్ని ఆలంకరించారు. భక్తులు పెద్ద మొత్తంలో హాజరై స్వామి వారిని దర్శించుకోవాలి.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తాం :ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఇంటింటికీ గంగ లాంటి మిషన్ భగీరథను తీసుకొచ్చిన శివుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి సోమవారం ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరై శిలాఫలాకాన్ని ఆవిష్కరించి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక సర్పంచ్ సాకే ఆనంద్ మాట్లాడుతూ అర్హత అయిన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధి పర్చడంలో తెలంగాణ ప్రభత్వం ముందుంటుందన్నారు. ఈక్యాక్రమంలో సర్పంచ్ సాకే ఆనంద్, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, డీఈ శివరాం, టీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు జీవన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్లా, ఎంపీటీసీ చంటి, ప్రకాష్, గంగాధరి, శాస్త్రీ, జావిద్, దేవరావు, నర్సిములు, మహేష్, లక్ష్మణ్, సంతోష్, పోచ్చన్న, గజానంద్, స్వామి, అనిల్, మున్నా, రాజశేఖర్, పంచాయతీ సెక్రటరీ ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై దృష్టిసారించాలి

**ఆసిఫాబాద్‌రూరల్ ,ప్రభాతవార్త :**

సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టిసారించాలని ఎమ్మెల్యే ఆత్రం సక్కు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతు వేదికలో నిర్వహించిన ప్రపంచ నేల దినోత్సవంలో పాల్గొన్నారు. రైతులకు, భూమికి ఆత్మీయ సంబంధం ఉండాలని తెలిపారు. తాతల కాలంలో ఎటువంటి పురుగు ముందులు, ఎరువులు లేకుండానే ఎంతో ఆరోగ్యమైన పంటలను సాగుచేసేవారని గుర్తుచేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంటల సాగులో రసాయన ఎరువుల వాడకం పెరిగిందని,అధిక మోతాదులో రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం కోల్పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు వ్యవసాయ సాగులో ఖచ్చితంగా వ్యవసాయాధికారులు సలహాలు, సూచనలు పాటిస్తు సమతూల్యంగా ఎరువులు, పురుగుమందుల వాడకం చేయాలని తెలిపారు. అదే విధంగా సేంద్రీయ వ్యవసాయం, సంప్రదాయ పంటల సాగు, పంట మార్పిడి పద్దతులను రైతులను అవలభించాలని సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటుగా అనుబంధ రంగాలైన పాడి పశువులను పెంచుకోవడం , కూరగాయల సాగుచేసుకోవడం వంటివి చేసుకోవాలన్నారు. ఈ పద్దతులను పాటించడం వల్ల అధిక ఆదాయం పొందాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారులు శ్రీనివాసరావు, మార్కె ట్ కమిటి చైర్మన్ మల్లేష్, సహకార బ్యాంకు చైర్మన్ అలిబిన్ అహ్మద్, మండల వ్యవసాయాధికారి సాగర్ హుస్సేన్, ఏఈఓ రాము, రైతు బంధు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

ప్రతీఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రమేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించి గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా అందించే నిధులతో ప్రతీ ఒక్కరు ఇంటి ఆవరణలో వ్యక్తిగత మరుగుదొడ్లతో పాటు ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం అందించే రాయితీలకు దూరం అవుతారని సూచించారు. జగ్జీవన్‌రావ్‌రాం చౌక్ సమీపం నుండి జూబ్లీ మార్కెట్‌కు వెళ్లే దారి కోసం రూ. 30లక్షలు ఎమ్మెల్యే గ్రాంటు కింద మంజూరు అయ్యాయని, దీని కోసం టెండర్లను త్వంలోనే పూర్తిచేయన్నట్లు తెలిపారు. గ్రామసభలో స్థానిక ప్రజలు పాల్గొని తమ కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గత సమావేశంలో చర్చించిన సమస్యలను నేటికి పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో నూతనంగా టివిలు మంజూరు అయ్యాయని, వాటి కోసం విద్యుత్ సరఫరాను అందించాలని అంగన్‌వాడీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల్లో పంచాయతీకి చెందిన అద్దె గదులను కొన్నేళ్ల నుండి వారికే ఇస్తున్నారని దీంతో నిరుపేదలు అధిక కిరాయిలు చెల్లి ంచలేక వ్యాపారాలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి గ్రామ పంచాయతీ సంబంధించిన అద్దె గదులను మళ్లీ కొత్తగా టెండర్ల ద్వారా నిరుపేదలకు అందేలా చూడాలని కోరారు. పట్ట ణంలోని పలు వీధుల్లో బెల్టుషాపులు వెలుస్తున్నాయని, మిషన్ భగర థరావడం లేదని, డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారి మురుగు కాలువలు నిండి మురుగు రోడ్లపై ప్రవహిస్తుందని తెలిపారు. ఈ గ్రామ సభలో ఈఓ వంశీకృష్ణ, అంగన్‌వాడీలు, ఉపాధిహామీ సిబ్బంది, పాల్గొన్నారు.



# వంరిజి రైతువేదికలో ప్రపంచ మృత్తిక(నేల)దినోత్సవం

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :**

ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవాన్ని కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదితో పాటు మండలంలోని ప్రతీ క్లస్టర్లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నేల యొక్క ప్రాధాన్యతను రైతులకు వివరించడం జరిగింది. వంజిరి రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కాగజ్‌నగర్ డివిజన్ ఏడీఏ మనోహర్, పీఏసీఎస్ సొసైటి చైర్మన్ ఉమామ హేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ మనోహర్ మాటాడుతూ మనిషి ఉనికికి, జీవనానికి మూలాధారం, ఆరోగ్యవంతమైన నేల ఉన్నప్పుడే ప్రపంచ వ్యాప్తంగా జనాభాను పోషించడానికి కావల్సిన ఆహారోత్పత్తి సాధ్యమవుతోందని అన్నారు. నానాటికి నేలపై పొర దెబ్బతింటుందని, ఇది ఆహార భద్రతపై ప్రమాద ఘంటికలు మోగిస్తుం దన్నారు. మానవాళికి అందే ఆహారంలో 95శాతాన్ని నేల అందిస్తుందని, మృత్తిక అనేది సంక్లిష్టమైన ప్రకృతి వనరు అని దానిని ప్రకృతి మాత్రమే సృష్టిస్తుందని , మానవాళి చర్యలపై నేల నాణ్యత ఆధారపడి ఉంటుం దన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ భూసార పరి రక్షణ చేసుకోవడం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. భూసార పరీక్ష నేల ఆరోగ్యం కాపాడడానికి శ్రీరామరక్ష అని, భూసార పరీక్ష ఫలితాలు మొక్కలకు సరిగ్గా ఏ పోషకాలను ఎంత మోతాదుల్లో వేసు కోవాలో సూచిస్తుందని అన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులపై ఖర్చు అదుపులో ఉంటుందని అన్నారు. అనంతరం నాగం ే ఎటలో భూసార పరీక్షకి మట్టిని ఎలా సేకరించాలో వివరించారు. ఈ కార్య క్రమంలో కోసిని సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తిరుపతిగౌడ్, వంజిరి సర్పంచ్ రమేష్, ఏటీఎం శ్రీనివాస్, సౌజన్య, ఏఈఓ రష్మి త, రైతులు బాబురావు, పెంటు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.









# నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులందరికి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండలంలోని ఊట్‌సారంగపల్లి, బెజ్జూర్,కుకుడ, సోమిని



క్లస్టర్లలో గల రైతు వేదిల్లో సోమవారం ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మృత్తిక సంరక్షణ కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేలల సంరక్షణపై ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించారు. సారవంతమైన నేల కొట్టుకు పోకుండా ఉండడం కోసం నీటి ప్రవాహానికి అడ్డంగా దున్నుకోవాలని, అలాగే నేలను నమ్ముకుని జీవిస్తున్న రైతులు అట్టి నేల సారాన్ని పోకుండా కాపాడుకోవాలని రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించాలని, సేంద్రీయ ఏరువులను వాడడం వల్ల నేలసారం పెరుగుతుందని తెలిపారు. కావున నేలను, నేల సారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ రైతుపై ఉందని జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు కోండ్ర జగ్గాగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డోకె రోజారమణి, జడ్పిటిసి పంద్రం పుష్పలత, ఏడీఏ రాజుల నాయుడు, హెచ్ఓ శాంతిప్రియ, పీఏసీఎస్ చైర్మన్ ఓంప్రకాష్, సర్పంచ్‌లు రేనుకుంట్ల సంతోష్, కుమురం హన్మంతు, ఎలాది శారద, ఎంపిటిసి ఆత్రం సాయన్న, ఏఈఓలు రవితేజ, శ్రీధర్, మారుతి, మీన, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నేల సంరక్షణ మనందరి బాధ్యత

**దహెగాం,ప్రభాతవార్త :**




నేలల సంరక్షణ మనందరి బాధ్యత అని మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ అన్నారు. ప్రపంచ మృత్తిక నేల దినోత్సవం సందర్భంగా దహెగాం మండల కేంద్రంతో పాటు బీబ్రా రైతు వేదికలో నేల సంరక్షణ ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఓ వంశీకృష్ణ, ఏఈఓలు శోభన్, వెన్నెలలు మాట్లాడుతూ వ్యవసాయానికి ఆధారం నేల అని, మానవాళికి ఆహారం 90శాతం నేల నుండే అందుతుందని, రసాయనిక ఎరువులు, క్రిమిసంహరాక మందులను విచక్షణ రహితంగా వాడడం వల్ల నేసారం తగ్గుతుందని , పంట దిగుబడులు, ఆహార నాణ్యత తగ్గుతుందని అన్నారు. నేలకు సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పంట మార్పిడి అవలంభించడం ద్వారా రెండు పంటల మధ్య వ్యవధిలో పంట కోత అయిన వెంటనే పచ్చిరొట్టె ఎరువులను విత్తన 30 రోజులకు పూత దశలో కలియదున్నడం ద్వారా నేలసారం వృద్ది చెందుతుందని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి సారవంతమైన నేలను అందించాల్సిన అవసరం మనందిరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ కృష్ణ మూర్తి, రైతు బంధు సమన్వయ సమితి జిల్లా మెంబర్ ప్రసాద్‌రాజ్, కోఆర్డినేటర్ నాయికిని లక్ష్మణ్, ఉప సర్పంచ్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## ప్రేమ్‌సింగ్ మహరాజ్‌కు సన్మానం

వాంకిడి,ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని పిప్పర్‌గొంది గ్రామ పంచాయతీలో సేవాలాల్,



జగదాంబ దేవాలయ వార్షికోత్సవానికి విచ్చేసిన ప్రేమ్‌సింగ్ మహరాజ్‌ని వాంకిడి మండల జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ శాలువాతో సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జడ్పిటిసి మాట్లాడుతూ భక్తి భావంతో మెలికినప్పుడే మానసిక ఉల్లాసంతో పాటు క్రమశిక్షణతో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మానవసేవే,మాధవ సేవ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలాబాయి, వాంకిడి మండల యువ అధ్యక్షుడు ఎంగలి రాకేష్, కోట్నాక శంకర్, గ్రామ పెద్దలు గులాబ్, బాబులాల్, నాందేవ్, ప్రభాకర్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరాలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

జైనూర్,ప్రభాతవార్త :

దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్న వడ్డెరాలను ఎస్టీజాబితాలోచేర్చాలని



వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు రాపన రమేష్ కోరారు. సోమవారం సంఘం సభ్యులతో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్కుఢ ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరాలు అత్యంత దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. వడ్డెరాల అభ్యున్నతికి వడ్డెరాలను ఎస్టీజాబితాలో చేర్చి ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర సంఘం సూచనల మేరకు ప్రతీ జిల్లాలో కలెక్టరేట్‌లకు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సంఘం వైస ప్రెసిడెంట్ శ్రీనివాస్, నాయకులు హన్మంతు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ మృత్తిక (నేల) దినోత్సవం

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్,బాలాజీఅన్‌కోడ, రుద్రాపూర్,గూడెం,కోర్సిని గ్రామాలలోని రైతు వేదికలలో సోమవారం ఘనంగా ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల గురించి, నేల సారవంతం ఏ విధంగా పెంచుకోవాలని రైతులకు వివరించారు. అదే విధంగా భాస్వరాన్ని కలిగించే సిలింద్రాన్ని నేరుగా వరి విత్తే విధానాన్ని, పత్తి రోట్టెపైర్ల సాగు విధాన్ని, ఎరువులను దఫ దఫాలుగా వాడే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వెంకటేష్, విజయ్, కృపామణి, స్వేత,హెబ్జీబా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## గీతాజయంతి ఉత్సవాలు

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామంలో ఓంకార ఆశ్రమం,



దయాదంన గిరి స్వామి కృపానిలయం వద్ద గత మూడు రోజుల పాటు గీతా జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రణవ పతాకావిష్కరణ,జ్యోతి ప్రజ్వలన, కలశస్థాపన, గీతాపూజా పారాయణం వంటి కార్యక్రమాలతో పాటు రాత్రిపూట భజన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం 55 జంటలతో సామూహిక హోమం కార్యక్రమం నిర్వహించారు. నారాయణనంద గిరి స్వామి, సదాశివ నంద స్వామి భక్తులకు ప్రవచనాలు బోధించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బాలాజీఅన్‌కోడ, గంగా పూర్, చింతలమానేపల్లి,రుద్రాపూర్‌తో పాటు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాంకిడి,ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని 33కేవి విద్యుత్ లైన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయ బడుతుందని విద్యుత్‌శాఖ జేహెచ్ శ్రీకాంత్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని అన్నారు.

## కొత్త ఎపిక్ కార్డులు పోస్టు ద్వారా పంపిణీ

**- నూతన ఓటర్ల నమోదుకు**

**ఈనెల 8వ తేదివరకు అవకాశం**

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నూతన ఓటర్ల నమోదుకు ఈనెల 8వ తేది వరకు అవకాశం ఇస్తున్నట్లు, నమోదు, మార్పులు, చేర్పులు అభ్యంతరాలు చేయడానికి ఈనెల 8 వరకు ఉంటుందని, ఓటర్ల జాబితా తుది ప్రచురణ జనవరి 5 వరకు ఉంటుందని, ఆధార్‌లింకు 76 శాతం పూర్తయిందని జిల్లా పాలనాధికారి ముషారఫ్ పారూఖీ అన్నారు. సోమవారం జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి ఎపిక్ కార్డుల పంపిణీ సమావేశం నిర్వహించారు. కొత్త ఎపిక్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ నాయకులతో కలిసి ప్రారంభించారకు. ఈ సంద ర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో 25,836 కొత్త ఎపిక్ కార్డులను పోస్టు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఫారం–6 ద్వారా 23,407, ఫామ్ 8 ద్వారా 2429 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రజాస్వా మ్యంలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కును గుర్తెరుగాలని అన్నారు. 18 సంవ త్సరాలు నిండి అర్హులైన ప్రతీ ఒక్కరు తమ పేర్లను ఓటరు లిస్టులో నమోదు చేసుకోవాలన్నారు. 2023 కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు యువతీ, యువకులు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతీ కాలేజీలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ విద్యార్థి పేరు నమోదు చేసుకుని ఉండాలన్నారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సెక్రటరీ గండ్రత్ రమేష్ టిఆర్‌ఎస్, మజర్ జిల్లా జనరల్ సెక్రటరీ ఎంఐఎం, అయ్యన్నగారి పోశెట్టి డిసిబి ఉపాధ్యక్షులు, భీంరెడ్డి, జిల్లా సెక్రటరీ టిడిపి, గంగాప్రసాద్ పోస్టుమెన్, చాంద్‌పాషా ఎంఐఎం, డిటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపల్కలో రైతులకు పంటలపై అవగాహన సదస్సు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని కొండపల్కల గ్రామంలోని రైతు వేధికలో సోమవారం ప్రపంచ మృత్తీక(నేల)దినోత్సవం సందర్భంగా భూముల పరిరక్షణ ఆరోగ్యం విషయాలపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం ఏఈఓ



శ్రవణ్‌కుమార్, రైతుబంధు సమితి కన్వీనర్ కడారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ శ్రావణ్ మాట్లాడుతూ అధిక దిగుబడుల ఆశతో పాటు వాణిజ్యపరమైన ఆలోచనలు ఎక్కువ కావడంతో పంటలకు అవసరం ఉన్నా లేకున్నా విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడటం వల్ల భౌతిక లక్షణాల్లో మార్పు రావడంతో భూములు క్రమంగా నిస్సారమై పంటలు పండటం గగనంగా మారిందన్నారు. పురుగు మందుల అవశేశాలు ఎక్కువగా ఉండటంతో పాటు వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోందన్నారు. అంతేకాకుండా భావితరాలకు సారవంతమైన నేలలు అందించలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. రానున్న రోజుల్లో కాలంలో వ్యవసాయం మనుగడ ప్రశ్నార్థకమయ్యే ప్రమాధం పొంచి ఉందన్నారు. నేలతోపాటు నీటి సంరక్షణ చర్యలు తీసుకున్నప్పుడే వ్యవసాయం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. భవిష్యత్ తరాల మనుగడ కోసం భూమాతను చక్కగా కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవన ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దికుంట ఆర్‌బీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, సాదినేని సుధాకర్, చింతల కొండాల్‌రెడ్డి, గొస్కుల శ్రీనివాస్, చింతనిప్పుల తిరుపతి, నల్లగొండ భద్రయ్య, సాదినేని అంజయ్య, గ్రామరైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమే బీజేపీ లక్ష్యం

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ సాగర్**

మానకొండూర్, ప్రభాతవార్త :

దేశంలో బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం బలవంతంగా తీసుకువచ్చి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ సాగర్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మానకొండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల గోడ పత్రికను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13నుండి 16వంకు జాతీయ సహాసభలు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనొవ ర్సిటీలో నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్, కార్పోరేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటివరకు స్కాలర్‌షిప్, రియంబర్స్‌మెంట్, వసతి గృహాల విద్యార్థులకు మెస్ చార్జీలు, దుప్పట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. 17వ జాతీయ మహాసభలో విద్యార్థులు ప్రతిఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభినయ్, మనోజ్, లయ, రాకేష్, శివ, అజయ్, మన్‌ప్రీత్‌సింగ్, రమ్య, పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేయడం జరుగుతుంది




**- సర్వసభ్య సమావేశంలో మంత్రి కొప్పుల**

**ధర్మపురి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంతాలలో అన్ని సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషిచేయడం జరుగుతుందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు పెద్దపల్లి ఎంపీ నేతకాని వెంకటేష్ హాజరు కాగా ఎంపీపీ చిట్టిబాబు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు రసాభాసగా సాగేవని, ముఖ్యంగా సాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉండేవని సమావేశాలలో సభ్యులు వాగ్వివాదాలకు దిగేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సమస్యలన్నీ అధిక శాతం పరిష్కరించడంతో సర్వసభ్య సమావేశాలు సాదాసీదాగా సాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం ప్రాజెక్టుల నిర్మాణంతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, గ్రామాల్లోని అన్ని సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎంపీ నేతకాని వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మంత్రి హాజరై తిరిగి వెళ్లిన తర్వాత సర్వసభ్య సమావేశాన్ని కొనసాగించారు. ఇందులో పలువురు సభ్యులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లోని పలువురు ప్రజాప్రతినిధులు విద్యుత్‌శాఖ అధికారుల విధి నిర్వహణ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జైన ఇంచార్జి సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం గోదావరి వరదలతో విద్యుత్ స్తంభాలు నేలకూలగా ఇంతవరకు స్తంభాల ఏర్పాటు పూర్తి చేయలేదని, కొద్ది రోజుల్లో రైతులు నాట్లు వేసే సమయం వచ్చిందని, విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రతినెలా 60 నుంచి 70 వేలు బిల్లు వచ్చేదని, గత నెల 1.70 వేలు బిల్లు వచ్చిందని దీనికి సంబంధించిన సమస్యను విద్యుత్‌శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారానికి కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే తమ గ్రామానికి ట్రానా ్స ఫ్రర్మర్ ఏర్పాటు కోసం డిడి చెల్లించి రెండేళ్లు పూర్తయినప్పటికీ ఇంతవరకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయలేదని, ట్రాన్సా ఫ్రర్మర్ రాకున్నా బిల్లులు కడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దొంతాపూర్ ఎంపిటిసి సభ్యుడు చందన మాట్లాడుతూ జైన నుండి దొంతాపూర్ వెళ్లే రోడ్డు చెడిపోయిందని దాన్ని త్వరగా సమస్యను పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. నక్కలపేట సర్పంచ్ శేఖర్ తన గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం జరుగుతుందని, ప్రజలు శీతాకాలంలోనే మంచినీటి సమస్య ఎదుర్కొంటే వేసవి కాలంలో పరిస్థితి మరింత తీవ్రమవుతుందని సభ దృష్టికి తీసుకువచ్చారు. రాయపట్నం స్టేజీ వద్ద రోడ్డు గుంతలు పడడంతో వర్షాకాలంలో నీరు నిలుస్తూ ప్రమాదాలు జరుగుతున్నాయని కోఆప్షన్ సభ్యుడు కైసర్ సభ దృష్టికి తీసుకువచ్చాడు. శనగ చెరువుకు సంబంధించి తూములు మంజూరైనప్పటికీ తూము నిర్మాణ పనులు ఎస్సారెస్పీ అధికారులు ప్రారంభించడం లేదని సర్పంచ్ రాజన్న సభ దృష్టికి తీసుకువచ్చారు.

**సమావేశానికి మూడుశాఖల అధికారులు గైర్హాజరు:** సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరైనప్పటికీ ఆర్టీసీ, అటవీశాఖ, ఆబ్కారీశాఖ అధికారులు, సిబ్బంది ఎవరూ హాజరు కాలేదు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి మూడుశాఖలకు సంబంధించి ఏ ఒక్క అధికారి లేదా సిబ్బంది హాజరుకాకపోవడంతో కొందరు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశం అనంతరం అధికారుల గైర్హాజరు పట్ల ఎంపిడివో ప్రవీణ్ కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా ఇట్టి విషయమై కలెక్టర్‌కు రిపోర్టు పంపిస్తామని పేర్కొన్నారు. సమావేశానికి డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను అందజేశారు. రామగుండం కార్పొరేషన్‌కు 100 కోట్లు సిఎంప్లాన్ గ్రాంట్ నిధులు, 50 కోట్లు టియుఎఫ్ఐడిసి నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించిన తెలియజేస్తూ మంత్రి కెటిఆర్‌కు రామగుండం ఎమ్మెల్యే చందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేలకు రైతుకున్న అనుబంధం గొప్పది

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్**




**శంకరపట్నం, ప్రభాత వార్త:** ప్రపంచ నేల మట్టి దినోత్సవం పురస్కరించుకుని శంకరపట్నం మండలంలోని కేశవపట్నం మొలంగూర్, తాడికల్, కాచాపూర్, కన్నాపూర్, మెట్‌పల్లి క్లస్టర్ రైతు వేదికలో ప్రపంచ నేల దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. శ్రీధర్ పలు వేదికలో హాజరై మాట్లాడుతూ... నేలకు రైతన్నకు ఉన్న అనుబంధం చాలా గొప్పదని రైతులకు వివరించారు. అధిక ఎరువులు మందులు వాడడం వలన నేల నాణ్యత తగ్గి నేల కాలుష్యం అవుతుందని పేర్కొన్నారు. నేల ఆరోగ్యం కోసం పచ్చిరొట్ట పైరులైన జనుము, జీలుగా, పెసర సాగు చేసుకోవాలని సూచించారు. రాబోయే తరాల ఆరోగ్యకరమైన జీవితానికి నేలలను మనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. శ్రీనివాస్, ఏఈఓ బి. శైలజ, ఆర్. లక్ష్మి, ప్రసూన, కె. శ్రీవాణి, బి. రాజ్‌కుమార్, పి. సుమాంజలి, ఆర్. రాజ్‌కుమార్, రైతు సమితి కో ఆర్డినేటర్లు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలు,బాలికలపై హింసను నిర్మూలించేలా నిరంతరం పనిచేయాలి

**- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహిళలు,బాలికలపై జరుగుతున్న హింసను నిర్మూలించేలా సంబంధిత శాఖలు నిరంతరం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవ పక్షోత్సవాలలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో,సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్‌తో పాటు,వివిధ శాఖల జిల్లా అధికారులు సంతకాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు,బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలించేలా సంబంధిత శాఖలు ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు గరీమ అగర్వాల్,శ్యామ్ ప్రసాద్ లాల్,జడ్పీ సీఈఓ ప్రియాంక,మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్,జిల్లా సంక్షేమ అధికారి సబిత,డిఆర్‌డిఓ శ్రీలత,డిడి మార్కెటింగ్ పద్మావతి,సఖి అడ్మిన్ లక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...



సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి వచ్చిన దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించే దిశగా కృషిచేయాలని తెలిపారు.ప్రజావాణిలో కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ కి సంబంధించిన 18,జిల్లా పంచాయితి కార్యాలయానికి 14,కరీంనగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయానికి 12,ఇతర శాఖలకు సంబంధించిన 144 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌జి.వి.శ్యాంప్రసాద్ లాల్,జడ్పీ సీఈఓ ప్రియాంక,ఆర్డిఓ ఆనంద్ కుమార్,మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్,కలెక్టరేట్ ఏఓ నారాయణ స్వామి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించానలి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు .సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 34 ఫిర్యాదులను కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజవాణిలో వచ్చిన ఫిర్యాదులను పెడింగ్ లేకుండా పరిష్కరించాలని,ధరణి సమస్యలను క్షేత్ర స్ధాయిలో పర్యవేక్షించి పరిష్కరంచాలని అన్నారు.రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్ధాయిలో పరిష్కరించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, ఖీమ్యానాయక్,ఇంచార్జి డిఆర్‌వో శ్రీనివాస్ రావు,వేములవాడ అర్‌డివో పవన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, రక్షణకు షీ టీమ్స్ భరోసా

**- రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళలు, బాలికల రక్షణకు పోలీసు శాఖ తరుపున షీ టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్‌లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని, షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు వెంటనే రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీం ఫోన్ నెంబర్ 6303923700కి కాల్ చేసిన కానీ, వాట్సప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీం సమాయం పొందాలని సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో నవంబర్ నెలలో రామగుండం షీ టీం వారికి 30 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 13 కేసులు షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందని, 17 ఫిర్యాదులు రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీం వాట్సప్ నెంబర్‌కు వచ్చాయని వివరించారు. మహిళలు, బాలికల భద్రత పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యమని తెలిపారు.

